దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS CP PLUS enhancing vision Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 175 | ది. 14-9-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 175 | Date : 14-9-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |

## 6 కోట్లు దాటిన రిటర్న్ లు.. ఇంకా రెండ్రోజులే గడువు..!



**గడిచిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్ 13 ఇప్పటి వరకు 6 కోట్ల రిటర్నులు దాఖలైనట్లు ఆదాయపు పన్ను విభాగం వెల్లడించింది. ఈ మైలురాయిని చేరుకోవడంలో పన్ను చెల్లింపుదారులు, పన్ను నిపుణుల సహకారం మరువలేనిదని పేర్కొంది. సెప్టెంబర్ 15 గడువు దగ్గర పడుతుండడంతో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొంది.**

**దిల్లీ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** రిటర్నుల ఫైలింగ్‌లో పన్ను చెల్లింపుదారులకు సాయపడేందుకు తమ హెల్ప్ డెస్కులు 24ఐ7 పనిచేస్తాయని తెలిపింది. కాల్స్, లైవ్ చాట్స్, వెబ్‌ఎక్స్ సెషన్లు, ఎక్స్ ద్వారా హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంటుందని తెలిపింది. మరో రెండ్రోజుల్లో గడువు ముగుస్తున్న నేపథ్యంలో చివరి నిమిషం వరకు వేచి చూడకుండా రిటర్నులు దాఖలు చేయాలని సూచించింది. గతేడాది (2024-25 మదింపు సంవత్సరం) విధంగా 2024 జులై 31 నాటికి 7.28 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. అంతకుముందు ఏడాది 6.77 కోట్ల రిటర్నులు ఫైల్ అయ్యాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 6 కోట్లకు పైగా రిటర్నులు దాఖలు కాగా.. 5.50 కోట్ల రిటర్నులు వెరిఫై అయ్యాయని, అందులో 3.78 కోట్ల రిటర్నులు ప్రాసెస్ చేసినట్లు ఆదాయపు పన్ను విభాగం పేర్కొంది. ఒకవేళ గడువులోగా పన్ను రిటర్నులు దాఖలు చేయకపోతే రూ.5 లక్షలలోపు ఆదాయం ఉంటే.. రూ.1,000, రూ.5 లక్షలకు మించి ఆదాయం ఉన్నవారు రూ.5,000 చొప్పున ఆలస్య రుసుము చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించని పన్ను మొత్తంపై నెలకు 1 శాతం చొప్పున వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది.

**రూ.12 లక్షలపై అసత్య ప్రచారం..** ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఊరట కల్పిస్తూ ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. కొత్త ఆదాయపు పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ ఊరట 2025-26 ఆర్థిక సంవత్సరానికి వర్తిస్తుంది. అంటే వచ్చే ఏడాది పన్ను రిటర్నులు దాఖలు సమయంలో ఈ మినహాయింపును వినియోగించుకోవాల్సి ఉంటుంది. అయితే, రూ.12 లక్షల వరకు మినహాయింపు ఈ ఏడాదికీ వర్తిస్తుందంటూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం జరుగుతోందంటూ కొందరు పన్ను నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీంతో చాలా మంది రిటర్నులు దాఖలు చేయకుండా దూరంగా ఉంటున్నారంటూ చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ మినహాయింపు వర్తించదని పేర్కొంటున్నారు. కాబట్టి రూ.3 లక్షలు ప్రాథమిక ఆదాయ పరిమితి దాటిన ప్రతి ఒక్కరూ రిటర్నులు దాఖలు చేయాలని సూచిస్తున్నారు.

# శాంతి భద్రతలకు ప్రాధాన్యం... పెట్టుబడులకు అదే కీలకం

- రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి
- వివేకా హత్య, సింగయ్య మృతి కేస్ స్టడీలుగా చూడండి
- ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్
- రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానం పాటించండి
- ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘిక శక్తులు భయపడేలా పని చేయండి
- సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి...
- జిల్లా ఎస్పీలతో సమావేశంలో సీఎం చంద్రబాబు దిశా నిర్ధేశం




**అమరావతి,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్ధేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలం." అని సీఎం అన్నారు.

**ఫ్యాక్షన్‌ను అంతం చేశాం... రౌడీయిజాన్ని రూపుమాపాం..**
"అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో స్థైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**కఠినంగా ఉన్నాను కాబట్టే నాపై అలిపిరిలో దాడి చేశారు..**
"నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా క్లైమోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి." అని చంద్రబాబు అన్నారు.

**రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయండి..**
"ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటుంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలి." అని ముఖ్యమంత్రి వివరించారు.

**సాంకేతిక సాయం తీసుకోండి..** "నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. టెక్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీవీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను టెక్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగిదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి. ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘిక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్ గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... క్రిమినల్స్ కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరుకుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి.

## హైదరాబాద్‌లో మూసీ ఉగ్రరూపం.. ముసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత

- ముసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల బంద్
- హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్ల ఎత్తివేతతో పెరిగిన ప్రవాహం
- గోల్నాక బ్రిడ్జిపై భారీగా పెరిగిన ట్రాఫిక్ రద్దీ
- నార్సింగ్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు కూడా మూసివేత



**హైదరాబాద్,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** హైదరాబాద్‌లోని జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్లను ఎత్తివేయడంతో మూసీ నదికి వరద పోటెత్తింది. ప్రవాహ ఉధృతి పెరిగి ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికారులు కీలకమైన ముసారాంబాగ్ బ్రిడ్జిని మూసివేశారు. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిన్న మధ్యాహ్నం 2 గంటల నుంచే ముసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహించడం మొదలైంది. దీంతో అప్రమత్తమైన మలక్ పేట ట్రాఫిక్ పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ముసారాంబాగ్ మార్గాన్ని మూసివేయడంతో వాహనాలను గోల్నాక బ్రిడ్జి వైపు మళ్లించారు. ఫలితంగా గోల్నాక మార్గంలో వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగిపోయి, ట్రాఫిక్ నెమ్మదిగా కదిలింది. గత రాత్రి 7 గంటల సమయంలో అధికారులు జంట జలాశయాల గేట్లను మరింతగా ఎత్తివేశారు. ఉస్మాన్‌సాగర్ (గండిపేట) ఐదు గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి 3 వేల క్యూసెక్కుల నీటిని, హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి 5 వేల క్యూసెక్కుల నీటిని మూసీ నదిలోకి విడుదల చేశారు. ఈ భారీ ప్రవాహం కారణంగా నార్సింగ్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుతో పాటు హిమాయత్‌నగర్‌లోని సర్వీస్ రోడ్డును కూడా మూసివేశారు. దీంతో నార్సింగ్, మంచిరేవుల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

## 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు

**అమరావతి,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులు, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ, 12 జిల్లాల ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించిన ప్రభుత్వం. 1) ఆర్ అంబేద్కర్ కోనసీమ - రాహుల్ మీనా 2)బాపట్ల- ఉమామహేశ్వర్ 3) నెల్లూరు - అజితా వేజెండ్ల 4)తిరుపతి - సుబ్బారాయుడు 5)అన్నమయ్య - ధీరజ్ కునుగి 6)కడప - నచికేత్ 7) నంద్యాల్ - సునీల్ షెరాన్ 8) విజయనగరం- ఎఆర్ దామోదర్. 9) కృష్ణా - విద్యాసాగర్ నాయుడు 10)గుంటూరు - వకుల్ జిందాల్ 12)పల్నాడు - డి కృష్ణారావు 13)ప్రకాశం - హర్షవర్ధన్ రాజు 14)చిత్తూరు - తుషార్ డూడి 15)శ్రీ సత్యసాయి - సతీష్ కుమార్ (శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యధావిధిగా కొనసాగుతున్నారు.

## కవిత యూటర్న్..ఫలించిన శోభమ్మ చర్చలు?



**హైదరాబాద్, సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** ఎమ్మెల్సీ కవిత ఇంటికి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సతీమణి శోభ వెళ్లారు. బుధవారం రాత్రి ఆమె అల్లుడు, కవిత భర్త అనిల్ పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభ తన కూతురు కవితకు కీలకమైన సూచనలు చేసినట్లుగా తెలుస్తోంది. కొద్ది రోజులు నిదానంగా ఉండాలని, అన్నీ సర్దుకుంటాయని కవితకు తల్లి భరోసా ఇచ్చినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కల్వకుంట్ల కుటుంబంలో తీవ్ర విభేదాల వేళ కవిత ఇంటికి కేసీఆర్ భార్య శోభ వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కవిత ఆహ్వానించినా కవిత కుమారుడి పుట్టిన రోజు వేడుకులకు కూడా శోభ వెళ్లలేదు. సాధారణంగా కవిత కుమారుడి పుట్టినరోజున కవిత ఇంట్లో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటారు. ఈ కార్యక్రమానికి శోభతో పాటు కుటుంబసభ్యులంతా హాజరవుతారు. అయితే ఈ ఏడాది మాత్రం కుటుంబంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో అలా జరగలేదు. తన కుమారుడి బర్త్డే కార్యక్రమానికి రావాలని కవిత ఆహ్వానించినా ఆమె తల్లి రాలేదు. అయితే, కొత్త బట్టలు, పూజా సామగ్రి పంపించారని సమాచారం. కాగా మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావు అవినీతికి పాల్పడ్డారని, వారివల్లే కేసీఆర్కు అవినీతి మరక అంటిందని ఇటీవల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యల తర్వాత ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు కేసీఆర్. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తాను కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు వస్తున్న ఊహాగానాలపై కవిత స్పందించారు. ప్రస్తుతం తాను ఏ పార్టీలో చేరడం లేదని, భవిష్యత్తులో ఏం చేయాలనే దానిపై జాగృతి కార్యకర్తలు, మేధావులతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. పార్టీ సభ్యత్వానికి కవిత రాజీనామా చేసినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ ఇంకా ఆమోదించలేదు. దీంతో ఆమె తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి రానున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇది ఇలా ఉంటే మరో వాదన ఆస్తులు పంపకంపై తక్షణమే తేల్చవలసిందిగా కవిత తల్లికి అల్టిమేట్ ఇచ్చినట్టుగా సమాచారం బయటకు వస్తుంది.ఏం జరుగుతుందో చూడాలి..?

## కాంగ్రెస్‌లో మళ్లీ రచ్చ రచ్చ.. వరంగల్ నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి..




**హనుమకొండ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** మంత్రి కొండా సురేఖ , కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య వివాదం ముదిరింది. మంత్రి, ఎమ్మెల్యే మధ్య భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ చిచ్చురేపింది. మంత్రి కొండా సురేఖ వ్యవహారశైలిపై మండిపడ్డారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. తాము ఏది చేసినా నడుస్తోందని మంత్రి కొండా సురేఖ అనుకుంటున్నారని ధ్వజమెత్తారు ఎమ్మెల్యే నాయిని. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా భద్రకాళీ ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారు..? అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా..? అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటీ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికి..? అని నిలదీశారు ఎమ్మెల్యే నాయిని. తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని వార్నింగ్ ఇచ్చారు. మంత్రి అంటే అందరినీ సమన్వయం చేయాలని సూచించారు. మంత్రి కొండా సురేఖ తీరుపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే, టీపీసీసీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు. గతంలో కూడా టీపీసీసీ వరంగల్ కాంగ్రెస్ నేతల మధ్య విభేదాలు రాకుండా చూసుకోవాలని సూచించింది. కానీ తిరిగి పార్టీలో ముసలం పుట్టడంతో టీపీసీసీ నిర్ణయంపై వరంగల్ కాంగ్రెస్ నేతలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత

## -నూతన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా







**నెల్లూరు,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టరుగా హిమాన్షు శుక్లా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం తమ ప్రాణాల్ని అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పేరుమీద ఏర్పడిన నెల్లూరు జిల్లాకు కలెక్టర్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో జిల్లా కలెక్టర్లుగా ఎంతోమంది గొప్పగా పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడ్డారని, వారి స్ఫూర్తి తో పనిచేసి అభివృద్ధిని కొనసాగిస్తా మన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఇతరుల సమన్వయంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా గణనీయమైన పాత్ర పోషించాలని, ప్రభుత్వం చేసే మంచి పనులను అందరికీ తెలియజేయాలన్నారు. 2013 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన హిమాన్షు శుక్లా , విశాఖపట్నం అసిస్టెంట్ కలెక్టర్ గా శిక్షణ పూర్తి చేసుకుని మొదటి పోస్టింగ్ తిరుపతి సబ్ కలెక్టర్ గా పనిచేశానని, అనంతరం టూరిజం డైరెక్టర్ గా, హ్యాండ్లూమ్స్ & టెక్స్టైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ గా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్ గా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గా పనిచేశానన్నారు. అనంతరం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా పనిచేస్తూ నెల్లూరు జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టానని వివరించారు. కలెక్టరేట్ కు విచ్చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ విజయ్ కుమార్ తదితరులు పుష్పగుచ్చారు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికగా, అనంతరం కలెక్టరేట్లోని వారి చాంబర్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హిమాన్షు శుక్లా బాధ్యతలు చేపట్టారు.

# డిసిసి బ్యాంకును లాభాల్లోకి తీసుకురావాలి - మంత్రి మనోహర్



**కాకినాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) వల్ల ఎంతోమంది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రస్తుతం అది నష్టాలు బాటలో ఉందని దానిని లాభాల్లో తీసుకొచ్చేలా కృషి చేయాలని బ్యాంక్ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు)కి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శనివారం మనోహర్ బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ బ్యాంకు చాలా నష్టాల్లో ఉందని దానిని లాభాల్లో తీసుకొచ్చేందుకు పాలకవర్గం కృషి చేయాలని మనోహర్ సూచించారు. సహకార రంగంలో ఎంతో అనుభవం ఉన్న బాబుకు అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టామని చెప్పారు. బ్యాంకుకు లాభాల్లోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని బాబుకు సూచించారు. బ్యాంక్ అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయి సహకారం అందించి లాభాల బాటలో పట్టించేలా కృషి చేస్తానని చెప్పారు. బ్యాంక్ అభివృద్ధికి ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సహాయ సహకారాలు తీసుకుంటూ బ్యాంకును లాభాల బాటలో తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, జనసేన నాయకులు వేగుళ్ల లీలా కృష్ణ, తుమ్మలపల్లి రమేష్, వరుపుల తమ్మయ్య బాబు, సంగిశెట్టి అశోక్, తలాటం సత్య, మర్రెడ్డి శ్రీనివాస్, చల్లా లక్ష్మీ, బ్యాంక్ డిజిఎం ఎం శ్రీధర్ చౌదరి, బ్యాంకు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# వరద నీటి కబంధహస్తాలలో గృహాలు



**విస్సన్నపేట,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శనివారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో పుట్రెల రోడ్డులోని ఆటోనగర్ వాసులు జలదిగ్బంధంలో ఉండటం జరిగింది. గతంలో రహదారికి ఇరువైపులను డ్రైనేజీ వ్యవస్థ ఉండేది. నీరు పోకుండా సిమెంట్ పైపులు వేసి మేరువా మట్టితో డ్రైనేజీలు పూడ్చి వేయడంతో గృహ ఆవాసాలలోనికి నీరు వెళ్లి నిలవడం జరుగుతుంది. ప్రతి రహదారికి రెండు వైపులా డ్రైనేజీ వ్యవస్థ ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

# భక్తులతో కిట కిటలాడిన తొలి తిరుపతి



**పెద్దాపురం,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా పెద్దాపురం మండలంలో వేంచేసి ఉన్న శ్రీ శృంగార వల్లభ స్వామివారి దేవస్థానం శనివారం భక్తులతో కిటకిటలాడింది.సుమారు ఇరవై వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా రూ. 1,86,020 అన్నదాన విరాళం కింద రూ. 77,347,కేశ ఖండన ద్వారా రూ. 8,600, తులా భారం ద్వారా రూ. 450, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 21,405, మొత్తం రూ. 2,93,822 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. స్వామివారిని పుష్పాలతో అలంకరణ చేయడం జరిగిందని,దేవస్థానం తరుపున భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదం ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.సుమారు నాలుగు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లవల్లి డొంక రోడ్డులోని ఆక్రమణలను సర్వే ద్వారా తక్షణం తొలగించండి



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం, మల్లవల్లి గ్రామంలోని పారిశ్రామికవాడ సమీపంలోగల విశ్వశ్రీ ప్రొటీన్ పరిశ్రమకు వెళ్ళే రహదారిలో కొందరు అభివృద్ధి నిరోధకులు ఆక్రమణలకు పాల్పడి పరిశ్రమకు వెళ్ళే రోడ్లు వెడల్పుకు ఆటంకం కలిగిస్తున్న నేపథ్యంలో శుక్రవారం విశ్వశ్రీ ప్రొటీన్ డైరెక్టర్ దుక్కిపాటి వెంకట కృష్ణారావు వినతి మేరకు గుడివాడ ఆర్డీవో బాల సుబ్రహ్మణ్యం, డివిజనల్ సర్వేయర్కు మల్లవల్లి గ్రామంలోని డొంకరోడ్లు సర్వే చేసి ఆక్రమణలు తొలగించి పరిశ్రమకు వెళ్ళే రహదారి అభివృద్ధికి సహకరించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

# శతాధిక వృద్ధురాలు మృతి



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ అర్చకులు మర్రిబోయిన కాసులు భార్య వెంకట సుబ్బమ్మ (చిట్టెమ్మ) వయస్సు 125 సంవత్సరాలు శుక్రవారం రాత్రి మృతి చెందారు, ఆమె భర్త కాసులు చాలా సంవత్సరాల క్రితం మృత్యువాత పడ్డారు. చిట్టెమ్మకు ఒక కుమార్తె,ఒక కుమారుడు సంతానం కాగా, మనవళ్ళు మనవరాళ్లకు కూడా వివాహాలు అయ్యాయి. అందరి పెళ్లిళ్లు కళ్లారా చూసిన చిట్టెమ్మ మనవళ్లు తో మనవాళ్ళతో ఎంతో ఆనందంగా గడిపి, ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో గత రాత్రి కన్నుమూశారు..

# లేపాక్షి హస్తకళల ప్రదర్శనలో సరికొత్త ఆలోచనలతో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ విద్యార్థులు





**విజయవాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీ, మాస్టర్‌పీసెస్ ఎగ్జిబిషన్‌లో యువ డిజైనర్ల స్వరాలు ప్రతిధ్వనించాయి. జాతీయ డిజైన్ సంస్థ – ఆంధ్రప్రదేశ్ కి చెందిన 25 మంది విద్యార్థులు సంప్రదాయ హస్తకళల ఆభిరుచిని ఆస్వాదిస్తూ శనివారం లోతైన అధ్యయనం చేశారు. టెక్స్‌టైల్ డిజైన్, ఇండస్ట్రియల్ డిజైన్, కమ్యూనికేషన్ డిజైన్ వంటి విభాగాల్లో ప్రత్యేకత కలిగిన విద్యార్థులు ప్రదర్శనలోని కళాఖండాలను పరిశీలించి – డిజైన్, నాణ్యత, వినియోగ ప్రయోజనాలు, ప్రజెంటేషన్ అంశాలపై విశ్లేషణ జరిపారు. నైపుణ్యం కలిగిన కళాకారుల ప్రతిభను ప్రశంసించిన వీరు, ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సంప్రదాయాన్ని కాపాడుకుంటూ కొత్త ఆలోచనలు అందించారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) ఎండి విశ్వ మనోహరన్ రాష్ట్ర హస్తకళా రంగంలో నూతనత్వాన్ని ప్రవేశపెట్టేందుకు చేపట్టిన భాగస్వామ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సందర్శన నిర్వహింపచేశారు. విద్యార్థులు కళాకారులు, సందర్శకులతో చర్చించి – డిజైన్ మెరుగుదలలు, ఆధునిక ప్యాకేజింగ్, మార్కెటింగ్ వ్యూహాలపై తమ సూచనలు ఇచ్చారు."ఇది మాకు నేర్చుకునే అవకాశం మాత్రమే కాదు, కళాకారుల కృషికి విలువ చేకూర్చే డిజైన్ ఆలోచనలను పంచుకునే అవకాశం కూడా," అని ఒక విద్యార్థి అభిప్రాయపడ్డారు. సంప్రదాయ హస్తకళలను సంరక్షిస్తూ వాటిని గ్లోబల్ మార్కెట్‌కు తీసుకెళ్లే ప్రభుత్వ కట్టుబాటును ఈ ప్రయత్నం ప్రతిబింబిస్తోంది. విద్యార్థులతో పాటు ఫ్యాకల్టీ డిజైన్ ఫౌండేషన్ విభాగం అధ్యాపకురాలు స్వాతి పాండే సిన్హా కూడా పాల్గొన్నారు.

# పిట్ల వారి గూడెం ఎత్తిపోతల పథకాన్ని తెస్తా

**-తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**



**విస్సన్నపేట,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** తాతకుంట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన టిడిపి పార్టీ సమావేశంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత నూతనంగా ఎన్నికైన సహకార సంఘం అధ్యక్షులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్ ను పట్టు శాలువా పూలదండలతో సన్మానించారు. అదేవిధంగా తిరువూరు శాసనసభ్యుని కృష్ణ ప్రసాద్ తిరిగి అదే రీతిన సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో పట్టు శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విస్సన్నపేట రెడ్డిగూడెం నూజివీడు మండలాల రైతన్నల చిరకాల స్వప్నమైన పిట్ల వారి గూడెం, చింతలపూడి ఎత్తిపోతల పథకం లకు గ్రీన్ సిగ్నల్ తెస్తానని క్యాబినెట్ లో చర్చిస్తామని హామీ ఇచ్చారు. పిట్లవారిగూడెం ఎత్తిపోతల పథకంనకు సంబంధించి ఐదు మండలాలు 250 చెరువులు 50 వేల ఎకరాలు అదనంగా ముసునూరు చాట్రాయి మండలాల రైతాంగం కూడా ఈ ప్రాజెక్టు పరిధిలో ఉండటంతో పశ్చిమ ఏలూరు జిల్లా ఎన్టీఆర్ జిల్లా రైతాంగానికి మంచి చేసేందుకు నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సమిష్టి ఏకాభిప్రాయంతో రైతును రారాజును చేసే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు ముందుకు వెళుతుందన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే ), డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, తెల్లదేవరపల్లి సహకార సంఘ అధ్యక్షులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, వల్లభనేని వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ భాస్కరరావు, విస్సన్నపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, మండల బిజెపి అధ్యక్షులు గంగిశెట్టి మధుబాబు, రైతు సంఘం నాయకులు సాంబశివరావు,మురుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన చేబ్రోలు గ్రామ రైతులు





**పిఠాపురం,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** యూరియా బ్లాక్ మార్కెట్ అరికట్టి,వాటిని రైతులకు వెంటనే అందజేయాలని, పిఠాపురం నియోజకవర్గంలోని చేబ్రోలు గ్రామ రైతులు శనివారం ఆందోళన చేపట్టారు.రైతులు రోడ్డుపై కూర్చుని నినాదాలు చేస్తూ, ధర్నా నిర్వహించారు.దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా, పోలీసులకు రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందించడంలో విఫలమైందని గొల్లప్రోలు మండలం వైకాపా జెడ్పీటీసీ లోవరాజు విమర్శించారు.యూరియా సకాలంలో అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు.అనంతరం వ్యవసాయశాఖ పిఠాపురం ఏడిఏ స్వాతితో యూరియా పంపిణీలో జరుగుతున్న అలసత్వంపై చర్చించారు.

# కాంట్రాక్టు లెక్చరర్స్ ని రెగ్యులరైజ్ చేయండి

**-రౌండ్ టేబుల్ సమావేశంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి డిమాండ్**



**విజయవాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** ఎలక్షన్ కోడ్ కారణంగా చిట్టచివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునఃప్రారంభించాలని ఉభయగోదావరిజిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య భవన్ లో కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు లెక్చరర్స్ ని రెగ్యులరైజ్ చేయాలనే ప్రధాన డిమాండ్ తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ జీవో నెంబర్ 114 వెంటనే అమలుచేసి కాంట్రాక్టు లెక్చరర్స్ ని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికి పైగా కావొస్తున్నప్పటికీ కాంట్రాక్టు లెక్చరర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయమన్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు డా.వై.జాన్ బాబు,మాణిక్యం గొర్ల మాట్లాడుతూ 2024 మరియు 2025 సంవత్సరానికి సంబందించి మే నెలలో పనిచేసిన కాలానికి వేతనాలు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రసన్నకుమార్,ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర నాయకురాలు కోదండ వాసవి,పిటి వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సూర్యారావు,మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర నాయకులు విజయ్,ఎయిడెడ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు టీ.ప్రేమ్ కుమార్,డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్ర నాయకులు కలగా శ్రీనివాస్ యాదవ్,దాసరి రాజు,డా.ప్రభాకర్,సుందరరావు, సాయిరాజు, స్వాతి,జూనియర్ కాలేజీ రాష్ట్ర నాయకులు బిజె గాంధీ,కోలా రత్నకుమారి,ఎన్ శాంకిరణ్,కాశీరత్నం,ఖాదర్ వలీ,కె.శేషగిరి తదితరులు మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ ని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.ఈ నెల 18న 36మంది మహిళలలతో 36 గంటలు ధర్నా కార్యక్రమం నిర్వహించ తలపెట్టామని భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు.

# అమర రాజ లో లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం





**తిరుపతి,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** సమాజ సేవలో రాజన్న ఫౌండేషన్ అనేక సేవాకార్యక్రమాలను చేపడుతోంది. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధ మరియు పర్యావరణంపై దృష్టి సారిస్తూ రాజన్న ఫౌండేషన్ సేవలందిస్తోంది. ఇందులో భాగంగా, అమర రాజ లాజిస్టిక్స్ మరియు ఎస్వీ అరవింద్ ఐ హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో, లారీ డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఈరోజు విజయవంతంగా నిర్వహించారు. అమర రాజ జనరల్ మేనేజర్ ఆర్ చంద్రబాబు మాట్లాడుతూ "సరుకు మరియు వస్తువుల రవాణాలో లారీ డ్రైవర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. కావున డ్రైవింగ్‌కు మంచి కంటి చూపు అవసరం. అందుకోసం రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా కరకంబాడిలోని అమర రాజ కంపెనీకి వచ్చే లారీ డ్రైవర్ల కోసం ఈరోజు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించామని" అన్నారు.గ్రూప్ సప్లై చైన్ మేనేజ్మెంట్ ప్రెసిడెంట్ ఎల్ వెంకట్ మాధవ్ మాట్లాడుత "లారీ డ్రైవర్లు నిరంతరం శ్రమిస్తూ దేశానికి సేవలందిస్తున్నారు. దీర్ఘకాలంగా వాహనాలను నడిపే వారికి మంచి కంటి చూపు ఎంతో అవసరం. వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు, రాజన్న ఫౌండేషన్ మరియు ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రితో కలిసి ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించడం మా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం. డ్రైవర్ల సంక్షేమానికి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటాం."ఈ శిబిరానికి దాదాపు 200 మంది లారీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయిం చుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రి వైద్య బృందానికి మరియు రాజన్న ఫౌండేషన్‌కు అమర రాజ లాజిస్టిక్స్ మరియు డ్రైవర్ల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాళ్ళపల్లి సతీష, అమర రాజ సిబ్బంది మరియు ఎస్వీ అరవింద్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర సమితి కార్యదర్శి సాయిబాబును సన్మానించిన ఖాన్ సైదా



**నందిగామ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమితి సంయుక్త కార్యదర్శిగా ఇటీవల నూతనంగా నియమితులైన మద్దుకూరి సాయిబాబు ను చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు షేక్ ఖాన్ సైదా ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక కాకాని నగర్ లోని సాయి బాబా నివాసంలో వైసీపీ నాయకులు ఖాన్ సైదా సాయిబాబాను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ రాష్ట్ర సమితి కార్యదర్శిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు,ఎం ఎల్ సి డా:మొండితోక అరుణకుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేయడం కోసం బూత్ స్థాయి నుండి కృషి చేస్తానన్నారు.రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.వైసిపి పార్టీ అంటే ప్రజల పార్టీ. ప్రజలు నమ్మే పార్టీ ఏదైనా ఉంటే అది కేవలం వైసీపీ పార్టీ అన్నారు. ప్రజల గురించి ఆలోచించే ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని సాయి బాబా కొనియాడారు.పార్టీ బలోపేతమే ధ్యేయంగా పని చేస్తానని నా మీద నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు బాధ్యతగా పనిచేస్తానని నాకు సహకరించిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, మిత్రులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ ఖాన్ సైదా మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెచ్చుకున్న ఎమ్మెల్యే కొలికపూడి




**విస్సన్నపేట,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో నవ్యాంగ సుందరంగా లక్షలాది రూపాయలు వెచ్చించి కొంగొత్త అంగులతో తీర్చిదిద్దుతున్న విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్( 19 49) ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు, లయన్ జగ్గవరపు రంగారెడ్డి, హెచ్ఎం రంగా శోభారాణి తదితరులు మాట్లాడుతూ మరో వందేళ్ల చెక్కుచెదరకుండా ఉండే విధంగా పటిష్టమైన నిర్మాణాలు చేపట్టినట్టు చెప్పారు. చరిత్ర పుటలలో సువర్ణాక్షలతో లిఖించబడే విధంగా నాణ్యమైన మన్నికైన సున్నంతో నిర్మించిన 75 సంవత్సరాల భవనానికి మరింత సొగసులు అద్దేందుకు గ్రానైట్ రాళ్లు, ఫస్ట్ ఫ్లోర్ ఎత్తు పెంచే విధంగా అత్యాధునిక కంప్యూటర్లు ఏర్పాటుతోపాటు మరింత సాంకేతికతను జోడించి నాభూతో నభవిష్యతి అన్న చందంగా తీర్చిదిద్దే విషయంలో ముందుకు వచ్చిన లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, లయన్ రంగారెడ్డి, నాటి పూర్వ విద్యార్థి నేటి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అయిన శోభారాణిని తిరువూరు శాసనసభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు రాయల సుబ్బారావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు యాసీన్, జనసేన సీనియర్ నాయకులు నందమూరి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 201 కేసులు పరిష్కారం




**మైలవరం,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** జాతీయ లోక్ అదాలత్ పిలుపు మేరకు శనివారం మైలవరం కోర్టు పరిధిలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, మైలవరం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం శైలజ సారథ్యంలో జరిగిన లోక్ అదాలత్ లో 201 కేసులు పరిష్కారం అయ్యాయి.వివిధ కేసుల్లో కక్షిదారుల మధ్య 43 లక్షల రూపాయలు ఇచ్చిపుచ్చుకొని రాజీ చేసుకున్నారు.ముందుగా మైలవరం బార్ అసోసియేషన్ న్యాయవాదుల తో జరిగిన సమావేశంలో జడ్జి ప్రసంగించారు. రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంకు కేసులు పరిష్కారం చేసుకొని సమయము, డబ్బు ఆదా చేసుకోవచ్చు అని కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవా లని అన్నారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాది పావులూరి వెంకట శేషగిరిరావు, ప్రభుత్వ న్యాయవాది (ఏ జి పి) ఏడీ ప్రసాద్, ఏపీపీ బి.కృష్ణ కిషోర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుద్ధవరపు వెంకట్రావు, వీటి కిషోర్, ఓర్సు శ్రీనివాసరావు, ముల్లంగి రవికుమార్ న్యాయవాదులు ఎం.శరత్ బాబు, ఎం.తనూజ్, మహిళా న్యాయవాదులు పసుపులేటి సుజిని, ఎం దివ్య తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు ఆన్లైన్ ద్వారా చెల్లింపులు

**జి.కొండూరు,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లలో ఇంటి పన్ను ఆన్లైన్ ద్వారా చెల్లింపులకు శ్రీకారం చుట్టింది. గ్రామ పంచాయతీల యందు ఇంటి పన్ను చెల్లించుటకు ప్రజలు ప్రభుత్వ ఆఫీసులకు వెళ్ళకుండా మొబైల్ ద్వారా ఆన్లైన్ లోనే చెల్లించే సదుపాయాన్ని కల్పించింది. అందులకు మీ యొక్క కొత్త అసెస్మెంట్ నెంబర్, ఇంటి యజమాని పేరు, డోర్ నెం, పాత అసెస్మెంట్ నెంబర్ లలో ఏదో ఒకటి మీకు తెలిసియుండాలి. ముందుగా swarnapanchayat.apcfss.gov.in లింక్ ఓపెన్ చేస్తే సంవత్సరము, జిల్లా, మండలం, పంచాయతీ,గ్రామము ఆప్షన్ కనపడతాయి. అసెస్మెంట్ నెంబర్, యజమాని పేరు, డోర్ నెంబర్ పాత అసెస్మెంట్ నెంబర్ కనపడతాయి. పైన తెలిపిన విధంగా అన్ని వివరాలు నింపాలి. అసెస్మెంట్ నెంబర్ లేదా ఇంటి నెంబర్ ఏదో ఒకటి నింపి క్లిక్ చేయగా proceed pay అని వస్తుంది. దానిలో 1.ఆన్లైన్ బ్యాంకింగ్ 2.డెబిట్ కార్డు 3. యు.పి.ఐ ద్వారా 4.QR కోడ్ ద్వారా చెల్లింపు జరిపిన వెంటనే సంబంధిత ఇంటిపన్ను రశీదు డౌన్లోడ్ అవుతుంది. 2025-26 సంవత్సర మునకు సంభందించి ఇంటి పన్ను డిమాండ్ నోటిసులు గ్రామ పంచాయతీ అధికారులు సిద్ధం చేస్తున్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ప్రారంభం

**ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**పేట్ బషీరాబాద్ సెప్టెంబర్ 13, (వార్తాప్రభ) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని "హైందవ నిమంత్రణ్" లో ఏర్పాటుచేసిన "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ను శనివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదిక ఎగ్జిబిషన్ అని, ఇలాంటి ఎగ్జిబిషన్ ల ఏర్పాటు ద్వారా నూతన ఉత్పత్తులను ప్రదర్శించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్లా కృష్ణవేణి వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి స్టేషన్ లో 8 ఎక్స్ ప్రెస్ లు నిలిపేలా చర్యలు



**హైదరాబాద్ : సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**దూర ప్రాంతాల నుండి వచ్చే రైళ్లను మల్కాజ్గిరి స్టేషన్లలో నిమిషం పాటు నిలిపితే ప్రయాణికులు ఇక్కడ దిగి తమ గమ్య స్తానం చేరుకొంటారని జెడ్ ఆర్ యు సి సి మెంబెర్ నూర్ ఇటీవల రైల్వే సమావేశం లో కోరారు. దీని పై స్పందించి మల్కాజ్ గిరి స్టేషన్ లో 8 ఎక్స్ ప్రెస్ లు నిలిపేలా చర్యలు చేపట్టారు. శనివారం మొదటి హైదరాబాద్ %-% హిసార్ ఎక్స్ ప్రెస్ కు మల్కాజ్ గిరి వాసులు ఘన స్వాగతం పలికారు . వెంటనే స్పందించినందుకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, పి సి ఓ యం, కే పద్మజ , సంతోష్ కుమార్ వర్మ డి ఆర్ యం, హైదరాబాద్ , డాక్టర్ ఆర్ గోపాలకృష్ణ న్ సికింద్రాబాద్, డి ఆర్ యం లకు ట్రావెల్లెర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. స్టేషన్ మేనేజర్ శ్రీనివాస రావు రైల్వే సిబ్బంది ప్రయాణికుల సంఘం ప్రతినిధులు, ఏ వి స్వామి, పి భరద్వాజ్, , హసీనా, వై .శంకర్ రావు, వెంకటేష్ ఆచారి, ఎన్ సత్యమూర్తి, రోషన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ప్రధాని నరేంద్ర మోడీకి ముందస్తు జన్మ దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు.

# శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆత్మకల్ప ఇంసెంబ్లీ మరియు శ్రీ దేవి గిరీష్ చంద్ర శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రంగపూజ,గణేశా స్తుతి,కృష్ణ శబ్దం,నటేశ కౌతం, బృం దావన నిలయే,శివాష్టకం ,దశావతార శబ్దం,ధనశ్రీ తిల్లాన మొదలైన అంశాలను కుమారి ఆత్మిక గిరీష్ చంద్ర,సహస్ర దేవి,భవిష్య, తన్వి,కమలిక,స్నేహిక మొదలైన వారు ప్రదర్శించారు. .

# డిగ్రీలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లకు చివరి అవకాశం



**తొర్రూరు డివిజన్ సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ)** స్థానిక డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లకు అర్హులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15,16 తేదీలలో విద్యార్థులు తమ ధ్రువీకరణ ఒరిజినల్ తో పాటు జిరాక్స్ ప్రతులతో కళాశాలలో సంప్రదించాలన్నారు. స్పాట్ అడ్మిషన్లకు స్థానిక, స్థానికేతర విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

# మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్

- వాణి శ్రీకాంత్ రాజ్ కలిసిన జవహర్ నగర్ శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ నాయకులు
- సెప్టెంబర్ 17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానం



**జవహర్ నగర్, సెప్టెంబర్ 13:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్ రాజ్ ఆయన సగృహంలో మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్ వద్ద సెప్టెంబర్ 17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి యజ్ఞ కమిటీ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు చారి, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి మనుమయ సంఘం జిల్లా అధ్యక్షులు దయాకర్ చారి జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి, జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి, జేఏసీ , కార్యదర్శి మారోజు నరసింహ చారి, యజ్ఞ కమిటీ సలహాదారులు గాలయ్య చారి కాసోజుయకచారి.యజ్ఞ కమిటీ అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటరమణాచారి, కోశాధికారి ఆకునూరి నగేష్ చారి, ఉపాధ్యక్షులు మారోజు రమేష్ బాబు, బి తోజు రామాచారి, యజ్ఞ కమిటీ కార్యదర్శి , సంయుక్త కార్యదర్శి, వగులోజు నవీన్ చారి, శ్రీరామోజు వెంకటాచారి,యజ్ఞ కమిటీ సలహాదారులు గాలయ్య చారి, కాసోజు యకచారి, ప్రచార కార్యదర్శి కాయతోజు సత్యం చారి, తదితరులు పాల్గొన్నారు.

# స్పిరిట్ మూవీ నిర్మాత నరసమ్మ వెంకటేశ్వర్లు ను సన్మానించిన శ్రీశైలం యాదవ్



**హైదరాబాద్,** సెప్టెంబర్ 13 **:(వార్తా ప్రభ ప్రతినిధి)**మరొకసారి తన మానవత్వన్నీ చాటుకున్నా ఇండియన్ యూత్ కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎలక్టెడ్ వైస్ ప్రెసిడెంట్ మారమోని శ్రీశైలం యాదవ్ ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గా పరిచయమై ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరినో చేరదీస్తూ ఎందరికో ధైర్యమే ఇవ్వడం కాకుండా ఒక పేద రైతు కుటుంబ నికి చెందిన స్పిరిట్ మూవీ నిర్మాత ఐన నరసమ్మ వెంకటేశ్వర్లు తన ఇంటికి పిలిపించుకొని వారు చేసిన సినిమా గురించి ఆ సినిమా కోసం వాళ్ళు పడిన కష్టాలు నష్టాలు తెలుసుకొన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని మీడియాతో మాట్లాడుతూ ఒక చదువు లేని మహిళా తన చిన్న వయసులోనే ఒక కల కని ఆ కల కోసం తన జీవితనే పణంగా పెట్టీ ఆమె కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టుకొని అవి చాలక వారి జీవన ఆధారం ఐన మేకలు, గేదెలను కుడా అమ్మేసి సినిమా తీసి ఆమె కలని నిరవేర్చుకోని పని మనది ఫలితం ఆ దేవుని దయ అంటుగా ఆత్మ విశ్వాసం కొలుపోకుండా ఉండటం విశేషం అని పేర్కొన్నారు. తన సొంత ఊరులోనే ఒక హోటల్ పెట్టుకోని మల్లీ జీవనం సాగిస్తూ మొత్తం కోటిరూపాయలు పెట్టి జోగిని జీవితాలు ఆధారంగా 8త్ వండర్ అనే బ్యానర్ మీద ఒక చిత్రాన్ని రూపొందించి నెక్స్ట్ మంత్ మూవీని రిలీజ్ చేయాలని చూస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని శ్రీశైలం యాదవ్ అంటూ ఇంకా సినీ వర్గాల నుంచి వీళ్లకు ఇంకా మరింత సపోర్ట్ రావాలని కోరుకుంటున్నా అన్నారు.

# మురుగునీరు చెరువులలో కలవకుండా నాణ్యతతో త్వరితగతిన నిర్మాణాలను చేపట్టండి

**అధికారులకు శాసనసభ్యులు గాంధీ ఆదేశం**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పెట్ విలేజ్ లోని పెద్ద కుడి చెరువు సుందరికరణ,సంరక్షణ,అభివృద్ధి పనులలో భాగంగా రూ.1 కోటి 93 లక్షల రూపాయల అంచనావ్యయం తో చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న మురుగు నీటి మల్లింపు కాలువ నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మక్త మహబూబ్ పెట్ విలేజ్ లోని పెద్దకుడి చెరువు సుందరికరణ,సంరక్షణ,అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని,చెరువు లో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, డ్రైనేజి వ్యవస్థ మల్లింపు కాల్వ నిర్మాణం పనులను వేగం పెంచాలని,పనులు నాణ్యత ప్రమాణాల తో చేపెట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు, చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ప్రజలకు,చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,మురుగు నీటి మల్లింపు కాల్వ ద్వారా చెరువులో కలుషిత నీరు కలవకుండా సస్యశ్యామలం గా,చక్కటి ఆహ్లదకరం గా చెరువు ను పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతామని,చెరువు చుట్టూ పక్కల కాలనీల ప్రజలకు ఎంతగానో సాంత్వన నేటితో చేకూరింది అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని పిఏసీ చైర్మన్ గాంధీ చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో స్కూల్ అభివృద్ధి చేద్దాం

**మదీనాగూడ ప్రభుత్వ స్కూల్లో ఉన్న ఇబ్బందులపై బిజెపి నాయకులు బోయినీ మహేష్ యాదవ్ సమీక్ష**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ మాదినగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి ఇబ్బందులు మరియు నూతన భవన నిర్మాణ పనుల గురించి విర్తుస ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ సమీక్షించడం జరిగింది.ఇందులో భాగంగా తీసుకున్న నిర్ణయాలు,భవన నిర్మాణం భవిష్యత్ తరాలకు అనుగుణంగా మరియు అత్యాధునిక నిర్మాణం చేపట్టడం,పాఠశాల లోపల అన్ని వసతులు మరియు కంప్యూటర్ ల్యాబ్స్ నిర్మాణం చేయడం,పాఠశాలని 10వ తరగతి వరకు అప్గ్రేడ్ చేసే విధంగా కృషి చేయడం,వరద నీళ్లు స్కూల్ లోపలకి రాకుండా నివారించే విధానం వీటిపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల సహాయ సహకారాలను తీసుకొని త్వరలో స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విర్తుస కంపెనీ ప్రతినిధులు పూజ,కె.వి,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,స్థానిక నాయకులు సురేష్ కురుమ,కుమార్,యాదగిరి,శివ ముదిరాజ్,రమేష్,ఆశ తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ డివిజన్ లో కాంగ్రెస్ నేత బండి రమేష్ పర్యటన...



**కూకట్ పల్లి, సెప్టెంబర్13(వార్తాప్రభ):** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ కాలనీలో టిపిసిసి ఉపాధ్యక్షులు, బండి రమేష్ శనివారం పర్యటించారు.దీన్ దయాల్ నగర్ లో గత కొన్ని నెలలుగా రోడ్డు డ్రైనేజ్ పైపులు వేయలేదని వాటి వల్ల బస్తీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే సిబ్బంది జిహెచ్ఎంసి ఈ ఈ కి ఫోన్ చేసి మాట్లాడారు రెండు మూడు రోజుల్లో రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా గతంలో దీన్ దయాల్ నగర్ కాలనీ లో దుర్గామాత అమ్మవారి గుడి ప్రతిష్టకు బండి రమేష్ హాజరై 50 వేల రూపాయలు అమ్మవారి గుడికి ఇస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బస్తీకి వచ్చిన సందర్భంగా బస్తి, ఆలయ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డికి 50,000/- రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సాయిల్ యాదవ్, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు, కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ దుర్గయ్య ,అశోక్ కుమార్ ,నాగరాజ్ నరసింహ యాదవ్ ,మాన య్య, రాములు, మీనా, కుర్మయ్య, జగదీష్ , ఆయాజ్, హమీద్, వరహాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షులుగా ఎంపికైన సంకినేని సధాకర్ మాదిగ



**తొర్రూర్ సెప్టెంబర్ 13(వార్తా ప్రభ)** మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎడ్ల ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కర్కాల గ్రామానికి చెందిన సంకినేని సదకర్ మాదిగ ను తొర్రూర్ మండల అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన శుభ సందర్భంగా సంకినేని సుధాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కీలకమైన మండల బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ జాతి రీత్యా ప్రయోజనాల కొరకై ముందుకు సాగుతూ సెప్టెంబర్ 22 న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే మాదిగల కృతజ్ఞత సభను విజయవంతం చేయటం కొరకు నా వంతు కృషితో జనాన్ని తరలిస్తానని ఇందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎడ్ల సమ్మయ్య మాదిగ వరంగల్ జిల్లా అధ్యక్షులు దా సారపు సారన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇటలీ ఆన్లైన్ వీసా ను సాధించిన సాయికుమార్..



**జగద్గిరిగుట్ట సెప్టెంబర్ 13, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప బ్లాక్-36, ఫ్లాట్-9, నివాసి మధ్యతరగతి కుటుంబానికి చెందిన సాయి కుమార్ ఎలాంటి కన్సల్టెన్సీ సహాయం లేకుండా, స్వయంగా ఆన్లైన్లో అంచలంచలుగా మార్గదర్శకాలను అనుసరిస్తూ కష్టపడి ఇటలీ దేశానికి సంబంధించిన ఆన్లైన్ వీసాను విజయవంతంగా సాధించారు. 350 మంది అభ్యర్థులతో పోటీపడి అనేక సవాళ్లను ఎదుర్కొని హైదరాబాద్ నుండి మొదటి వ్యక్తిగా ఈ విజయం సాధించారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ సాయి కుమార్ ను అభినందించారు.కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ..ఇంతటి కృషిచేసి తమ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ..ఈ విజయం వెనక తన కుటుంబం మరియు సోదరుడు పావన్ కుమార్ ప్రోత్సాహం ఎంతో ఉందని కొనియాడారు. తన కృషి, పట్టుదలతో పాటు తన కుటుంబం నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శం వల్లనే ఈ విజయం సాధించానని, అందువల్ల తనకెంతో గర్వంగా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప కాలనీవాసులు మాట్లాడుతూ..మా ప్రాంత యువతకు ప్రేరణగా నిలిచిన సాయికుమార్ కు ఇటలీలో బంగారు భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. వారు సాయి కుమార్ కు అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13, (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల నందు కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నిస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (క్యూ ఎం ఆర్ ఎస్ ఎం ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ కరెస్పాండెంట్స్ అవార్డ్ సెరెమొని 2025 వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంగావించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజంలో బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై చిన్నారులు చేసిన నాటకాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని అన్నారు. గురువులను సత్కరించుకోవడం తామందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కరెస్పాండెంట్లను ఎమ్మెల్యే చేతులమీదుగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ని కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, (క్యూ ఎం ఆర్ ఎస్ ఎం ఎ) అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఒక ఘట్టం ముగిసింది.. మోడీ ముందు మరిన్ని!

కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో తాజాగా కీలక ఘట్టం ముగిసింది. ఉపరాష్ట్రపతి ఎన్నికతో పాటు.. నూతన ఉపరాష్ట్రపతిగా తమిళనాడుకు చెందిన చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం వరకు.. అన్నీ సజావుగానే సాగిపోయాయి. తాజాగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. సీపీ రాధాకృష్ణన్‌తో ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్యాంగం పట్ల సంపూర్ణ విశ్వాసం, విధేయతతో వ్యవహరిస్తానని, రాజ్యాంగం, చట్టాలకు లోబడి విధులు నిర్వర్తిస్తానని సీపీ రాధాకృష్ణన్.. ప్రమాణంచేసి.. సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. దీంతో ఒక పెద్ద క్రతువును ప్రధాని మోడీ సునాయాసంగా పూర్తి చేశారు. మరి వాట్ నెక్స్ట్? అనే ప్రశ్న సహజంగానే తెరమీదికి వచ్చింది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి.. జస్టిస్ యశ్వంత్ వర్మను పదవిచ్యుతుడిని చేయడం తదుపరి అంశం. అయితే.. ఈ విషయంలో క్రెడిట్ విపక్షాలకు దక్కకుండా వ్యవహరించడం.. ప్రస్తుత ఉపరాష్ట్ర తి, రాజ్యసభ చైర్మన్‌గా సీపీ రాధాకృష్ణన్‌ముందున్న కీలక కార్యక్రమం. ఈ విషయంలో విభేదించిన కారణంగానే.. గత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను ఆ పదవి నుంచి తప్పించారన్న వాదన ఉంది. ఇదేసమయంలో రాజ్యసభలో విపక్షాల ప్రాధాన్యాన్ని దాదాపు తగ్గించడం కూడా ఇప్పుడు రాధాకృష్ణన్ ముందున్న కీలక చర్యగా విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే.. ప్రస్తుత ఎన్డీయే కూటమికి.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి కూడా.. రాజ్యసభలో దాదాపు సరిసమాన బలం ఉంది. స్వల్ప సంఖ్యలో మాత్రమే.. ఎన్డీయే కూటమికి బలం ఉంది. ఈ క్రమంలో ఖచ్చితంగా.. ఇండియా కూటమి గళాన్ని తగ్గించడం ద్వారా కీలక బిల్లులను ఆమోదించుకునేందుకు మోడీ సర్కారు ప్రయత్నాలు చేస్తోంది. ఇది కూడా.. రాధాకృష్ణన్ ముందున్న కీలక చర్యేనని అంటున్నారు పరిశీలకులు. ఇక, ఉపరాష్ట్రపతి ఎన్నిక పూర్తయిన నేపథ్యంలో మోడీ ముందున్న మరోకీలక అంశం.. తమిళనాడు ఎన్నికలు. ఆ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతిని చేయడం ద్వారా.. పైగా కీలక సామాజిక వర్గం గౌండర్‌వర్గానికి చెందిన రాధాకృష్ణన్‌కు కీలక పదవిని దక్కేలా చేసిన నేపథ్యంలో దీనిని రాజకీయంగా వినియోగించుకుని.. అక్కడ విజయం దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేయాల్సి ఉంది. దీనిలో సక్సెస్ అయితే.. తమిళనాట బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నది లక్ష్యం. మొత్తంగా రాధాకృష్ణన్ ఎన్నిక పరిపూర్ణమైనా.. దీనికి అనుబంధంగా ఉన్న మరిన్ని అంశాలు.. మోడీ ముందున్నాయని అంటున్నారు పరిశీలకులు.

## కొత్త రాజరాజేశ్వరి పేట లోని డయేరియా కేసులను సమీక్షించిన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి శనివారం సాయంత్రం కొత్త రాజరాజేశ్వరి పేటలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ జరుగుతున్న నీటి సరఫరా, నమోదైన డయేరియా కేసులు వాళ్ళ స్థితిగతులను విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, డి ఎం ఓ హెచ్ సుహాసిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకమైన చర్యలు విజయవాడ నగరపాలక సంస్థ తీసుకుంటుందని, కేవలం రాజరాజేశ్వరి పేట లోనే కాకుండా నగరం మొత్తంలో అవగాహన కల్పించి ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ శైలజా రెడ్డి, 57వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు దేవి, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉండుము అగ్ర స్థానంలో



ప్రేమానురాగాలలో
ఆత్మవిశ్వాసంలో
ఉండుము నిండు కుండలా
చల్లని మంచు కొండలా
సాటిలేని సుగుణాల్లో
ఆధ్యాత్మిక విషయాల్లో
ఉండుము రవికిరణంలా
వికసించిన పుష్పంలా
శ్రేష్టమైన స్నేహంలో
సమైక్యత రాగంలో
ఉండుము శిఖరాగ్రంలా
దండలోని దారంలా
స్ఫూర్తినిచ్చు మాటల్లో
కీర్తితెచ్చు కార్యాల్లో
ఉండుము అజేయంగా
భూమిపై సజీవంగా

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

# ఆహార దుకాణాలన్నింటినీ మూసేయండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్త రాజరాజేశ్వరి పేటలో గల ఆహార దుకాణాలన్నిటినిను మూసేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కొత్త రాజా రాజేశ్వరిపేట పర్యటించి త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 56, 57, 58 డివిజన్లో 11 సచివాలయాల పరిధిలో గల ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు బుబల్స్, టాంకర్ల ద్వారా సప్లై చేయాలని, ఆ నీరును కాచి చల్లార్చి మాత్రమే తాగాలని, 11 సచివాలయాలకు కేటాయించిన 11 స్పెషల్ ఆఫీసర్లు ప్రతి ఒక్కరికి అతిసారా వ్యాధి రాకుండా నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించాలని అన్నారు, నగర పరిధిలో గల ఆర్వో ప్లాంట్ ద్వారా నీటి సరఫరా వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరికి కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్, బిఎస్ఐ సర్టిఫికేషన్ ఉండాలని, లేకపోతే వారి దుకాణాలను మూసేయాలని, చికెన్, మటన్, ఆహార దుకాణాలన్నీ మూసివేయాలని, హెూటల్లనిటికి ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా ఉండాలని, లేనిచో వాటిని మూసివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథరెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అతిసార నివారణకు విస్తృతంగా అవగాహన కల్పించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అతిసార నివారణకు విస్తృతంగా అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం శాఖాధిపతులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా ఆదేశాల మేరకు నగరంలో ఉన్న ప్రజలందరికీ అతిసారా నివారణ పై అవగాహన కల్పించాలని, ఇంటింటికి వెళ్లి కడుపునొప్పి, విరేచనాలు, వాంతులు, నీరసం ఉంటే నిర్లక్ష్యం చేయకూడదని, దగ్గరలోని ప్రథమ చికిత్స కేంద్రంలో సంప్రదించాలని వివరించాలన్నారు. అతిసార నివారణకు శుభ్రమైన కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని, నీరు నిల్వ లేకుండా ఉంచాలని, వాడుకునే మంచినీటికి మూతలు తప్పనిసరిగా పెట్టాలని, ఇంటి పైనున్న ట్యాంకును క్రమ తప్పకుండా ప్రతి 15 రోజులకు పరిశుభ్రపరుస్తూ ఉండాలని, ట్యాంకు పైన తప్పనిసరిగా మూతను వాడాలని, ఆహారం తినే ముందు మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత తప్పనిసరిగా చేతులు సబ్బుతో కడుకోవాలని, ఓఆర్ఎస్ ద్రావణం ఇంట్లో ఉంచుకోవాలని, విరేచనాలు మొదలయితే వెంటనే ఓఆర్ఎస్ తాగాలని, పసి పిల్లలు ఉంటే వారికి తల్లిపాలను కొనసాగించవచ్చని, ఇంటి లోపల ఉన్న వ్యర్థాలను తొలగించి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే కలుషిత నీరు బయట వండిన అశుభ్ర ఆహారం తినకూడదని, విరేచనాలు వచ్చినప్పుడు కాఫీ, టీ, పానీయాలు తాగకూడదని, మలమూత్ర విసర్జన బహిరంగ ప్రదేశాలలో చేయకూడదని, చిన్నారులకు ఓఆర్ఎస్ ద్రవాలు ఇవ్వకుండా వదిలేయకూడదని, ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా సమాచారం లేదా సహాయం కోసం ఎన్టీఆర్ జిల్లా కంట్రోల్ రూమ్ 9154970454 నంబర్ను సంప్రదించాలని అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి సిబ్బంది వెళ్లి, అతిసారా నివారణ పై అవగాహన కల్పించే కరపత్రాలు అందించి, వారికి ఆరోగ్య సర్వే నిర్వహించారు. మరోవైపు ప్రతి ఇంటికి త్రాగునీరు బబుల్స్ సరఫరా చేశారు.

# పది మంది గురువులకు సత్కారం



**గన్నవరం,** సెప్టెంబర్ 13 **:(వార్తా ప్రభ ప్రతినిధి)**గురు పూజోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని.. గన్నవరం మానవతా స్వచ్ఛంద సంస్థ పది మంది ఉపాధ్యాయులను సత్కరించింది. విశ్వభారతి నవోదయ, సైనిక్ కోచింగ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వరరావు (గొల్లనపల్లి హైస్కూల్ హెచ్ ఎం), జి.వి. రవిబాబు (గన్నవరం బాలుర హైస్కూల్), డి. రాజరాజేశ్వరి (వేలేరు హైస్కూల్), డి. రాజారత్నం (సీతారామపురం ఎంపీపీఎస్), డి. కుమార్ (దావాజిగూడెం హైస్కూల్), డి. జ్వానేష్ (వెదురుపావులూరు ఎంపీపీఎస్), కేవీ పద్మావతి (గన్నవరం చింతలపేట ఎంపీపీఎస్), ఆర్. రత్నకుమారి (దావాజిగూడెం ఎంపీపీఎస్), టి. సుబ్బలక్ష్మీ (గన్నవరం బాలికల హైస్కూల్), సి. రాధ (వీరపనేనిగూడెం హైస్కూల్)లకు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... నాటి గురుకులాలను నడిపిన గురువుల నుంచి నేటి ఆధునిక ఉపాధ్యాయుల వరకు గురువు ప్రస్థానం శిష్యులు లేదా విద్యార్థులు లేదా అభ్యాసకుల ప్రయోజనవంతమైన జీవితానికి ఎలా పాటుపడినదీ అర్థవంతంగా, విజ్ఞానయుతంగా వివరించారు. మానవత చైర్మన్ మదుపల్లి బాలకృష్ణ మూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద్, అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, మానవత విద్యా విభాగపు డైరెక్టర్ సయ్యద్ లాల్, కృష్ణసాయి కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, ఆర్థిక విశ్లేషకులు జీ. వెంకట్రావు, లక్నో ఎయిర్పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, ప్రభుత్వ పాలిటెక్నిక్ ఇంచార్జి ప్రిన్సిపాల్ వి.వీ. కృష్ణమోహన్, మానవత కోశాధికారి పొట్లూరి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పువ్వుల ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శి వి. వెంకటేశ్వరరావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ, కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు, సైనిక, నవోదయ విద్యాలయాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అబద్దాలు ఆడడంలో పరీక్షలు పెడితే జగన్మోహన్ రెడ్డికి పరీక్షల్లో నూటికి నూరు శాతం మార్కులు ఆయనకే సొంతం

**పశ్చిమ నియోజకవర్గ తెదేపా బి సీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు రాష్ట్రాల్లో అబద్దాలు ఆడ్డంలో పోటీ పరీక్షలు పెడితే కోట్లాది మంది ని దాటుకుని నూటికి నూరు శాతం మార్కులు సాధించి సరిలేరు నీకెవ్వారు అనిపించుకునే ఘనుడు ఒకే ఒక్కడు ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి అని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బి సీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ చిట్టి నగర్ కుండలు మార్కెట్ వద్ద ఉన్నవారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ! ముఖ్యమంత్రి స్థాయి నుండి పాపం ఎమ్మెల్యే తో సరిపెట్టుకొన్న జగన్మోహన్ రెడ్డికి ఇంకా సైకో బుద్ధి మారలేదని..... ఆయనకు నరనరానా అల్లుకున్న అబద్దాలు నాడులు ఆయన్ని ప్రశాంతంగా వుండనివ్వవని అందుకే అబద్దాలు జగన్మోహన్ రెడ్డికి అబద్దాలాడడంలో పరీక్ష పెడితే వందకు వంద మార్కులతో ఉత్తీర్ణులు అవుతారని భాను ప్రకాష్ యాదవ్ ఎద్దేవా చేశారు. తాను చేసిన అవినీతులు పై అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తారని దాని నుండి తప్పించుకోవడానికి 11 సీట్లు వచ్చిన తనకి ప్రతిపక్ష హెూదా రాదని తెలిసి కూడా అడుగుతున్నారని, తను హయాంలో ఆర్భాటంగా శంకుస్థాపనలకే పరిమితమైన మెడికల్ కాలేజీలను అరకొరా వసతులతో కొన్ని మాత్రమే ప్రారంభించిన జగన్మోహన్ రెడ్డి అన్ని పూర్తిగా అందుబాటులోకి వచ్చినట్టుగా మాట్లాడ్డం హాస్యాస్పదమన్నారు, బీసీ వెల్ఫేర్ మహిళ మంత్రి సవితమ్మ వైసీపీ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన ప్రతి చోటకి వెళ్లి అక్కడ కేవలం పిల్లర్లకు మాత్రమే పరిమితమైన మెడికల్ కాలేజీల పరిస్థితిని వీడియోలతో సహా సోషల్ మీడియా వేదికగా బయటపెడుతున్న ఇంకా జగన్ బుకాయిస్తున్నాడని మరో మహిళా హెూం మంత్రి అనిత మీడియతో మాట్లాడుతూ మీ హయాంలో పూర్తి చేసామని మీరు చెప్పుకుంటున్న మెడికల్ కాలేజీలు వద్దకు స్పెషల్ పోలీస్ ఫోర్స్ లేనిదే బయటికి రాని మీకు ఆ భద్రతను ప్రభుత్వం కల్పిస్తుందని మీరు పూర్తయినవని చెప్పుకునే మెడికల్ కాలేజీలను చూపగలరా అని తాను విసిరిన సవాలను స్వీకరించగలరా అని ప్రశ్నించారని భాను ప్రకాష్ యాదవ్ గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి తాను ఉండడానికకి వైజాగ్ రుషికొండలో అంత విలాసమైన భవనాన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి రెండు వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయలు పూర్తి చేయడంలో పెట్టిన శ్రద్ధ లో సగం మెడికల్ కాలేజీలు పూర్తవడంలో పెట్టిన ఈపాటికి 50% పూర్తయిదని ఎద్దేవ చేశారు. అలాగే వైసీపీ కి 11 సీట్లుకే పరిమితం కావడం పట్ల ఆగమ శాస్త్రాలు కూడా హర్షం వ్యక్తం చేస్తూ..... మునుపెన్నాడూ లేని విధంగా.....ఈ యేడాది దసరా ఉత్సవాలు కూడా 11 రోజుల పాటుగా చేస్తున్న విషయాన్ని నమ్మి భాను ప్రకాష్ యాదవ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## దసరా మహోత్సవాల పటిష్టమైన ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో పరిశీలన







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ లో ఇంద్రకీలాద్రి కొండపైన జరగనున్న దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలకు సంబంధించి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్: డా. జి. లక్ష్మీష, ఐఏఎస్., విజయవాడ శీనా నాయక్ కార్యనిర్వాహణాధికారి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ,పోలీస్ అడిషనల్ ఎస్పీ గుణ్ణం రామకృష్ణ ఏసీపీ దుర్గారావు తదితరులు దుర్గగుడి ఈవో: శ్రీ వి.కె. శీనానాయక్ ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు పై క్షేత్ర స్తాయిలో పరిశీలన చేశారు. దసరా ఏర్పాట్ల పురోగతిని సమీక్షించడానికి అధికారులు కొండపైన జరుగుచున్న ఏర్పాట్లు క్షేత్రస్థాయి పర్యటన శనివారం ఉదయం నిర్వహించారు. ఈ పర్యటనలో ఆలయ ఇంజనీర్లు కేవీఎస్ఆర్ కోటేశ్వరరావు, రాంబాబు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కొండపైన భాగమున దసరా ప్లాన్ పరిశీలన , కొండపైన ప్రవేశ ద్వారాలు మరియు భక్తులు బయటకు వెళ్ళు మార్గములు. ప్రధానంగా భక్తులకు ఉచిత దర్శనము మార్గమున పరిశీలన చేసి పలు సూచనలు చేసినారు. క్యూలైన్ల వద్ద మంచినీటి సౌకర్యం, చంటి పిల్లలకి పాలు బిస్కెట్లు సప్లై చేయవలసిందిగా ఆదేశించారు. అలాగే కొండపైన విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లు పరిశీలించి పలు సూచనలు చేసి ఉన్నారు. వాతావరణాన్ని కూడా అంచనా వేసి ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ ఖండన**




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల దృష్టిని తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో వైసీపీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మాట్లాడుతున్న ప్రతి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే ప్రజల ఆస్తులు, దేవాలయాల భూములు రక్షించబడ్డాయి, కానీ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మాత్రం రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల దేవాలయ భూములు అక్రమంగా అమ్మేశారని బేగ్ ఆరోపించారు. కాపాడాల్సిన దేవాదాయ భూములను గత ప్రభుత్వంలో వైసీపీ మాఫియా కబ్జా చేసింది, ప్రజల నిధులను దోచుకుని మాఫియా రాజ్యం నడిపారు. ఇప్పుడు దేవాలయ భూముల విషయంలో కూటమిపై వీళ్ళ ఆరోపణలు చేయడం అర్థరహితంగా ఉందన్నారు. వైసీపీకి "దోపిడీ" చరిత్ర ఉంది, కూటమికి "రక్షణ" కర్తవ్యముందని అన్నారు విజయవాడ ఉత్సవ్ విషయంలో కూడా అవినాష్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. దసరా ఉత్సవాలను అడ్డుకోవడం ఎప్పుడూ జరగలేదు. ప్రజలకు భక్తి, సాంస్కృతికం, వినోదం, ఆర్థిక అభివృద్ధి కలిగించే విధంగా విజయవాడ ఉత్సవ్ ను నిర్వహిస్తున్నారని బేగ్ గుర్తు చేశారు. దేవాలయ ఉత్సవాలను దృష్టిలో ఉంచి గౌరవంతోనే ప్రభుత్వం పండుగలకు ప్రాధాన్యం ఇస్తోందని దేవాలయ భూముల రక్షణ పేరుతో వైసీపీ చేస్తున్న ఈ అబద్దపు రాజకీయాల్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వైసీపీ చేసిన దోపిడీకి భయపడి, ప్రజల మద్దతు కోల్పోతున్నందుకే ఇలా అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు చూసింది ఒక్కటే...... వైసీపీ భూముల దోపిడీ, అవినీతి, మాఫియా తద్వారా మీరు 11 సీట్లకే పరిమితమయ్యారని ఆ ప్రకటన లో ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యం, అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం రక్షణ కోసం కట్టుబడి ఉందని ఎం.ఎస్.బేగ్ తన ప్రకటనలో వివరించారు. వైసీపీ నాయకులుఇలాంటి తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి రామినేని రాజా ఆర్థిక సాయం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని జూపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రావినూతల సువార్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు రామినేని రాజశేఖర్ ఆర్థిక సహాయం అందించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లిమర్ల నరసింహస్వామి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలుస్తున్న రామినేని రాజా కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కులాల మధ్య చిచ్చు పెడుతున్న పేర్ని నాని తీరు అత్యంత దుర్మార్గం..

**జనసేన పార్టీ నాయకుడు బండి రామకృష్ణ.**



**మచిలీపట్నం** సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను దూషించినఆర్.ఎం.పి వైద్యుడు గిరిధర్ వ్యాఖ్యలపై వెంటనే స్పందించిపోలీసులకు తెలిపామని చట్టపరమైన చర్యలు తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని పోలీసుల సమక్షంలో దాడి జరిగిందనేది వాస్తవం కాదని బండి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ2019 నుండి 24 వరకు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేసిన అరాచకాలు రాష్ట్ర ప్రజలకు తెలుసని ముఖ్యంగా మచిలీపట్నంలో పేర్ని నాని రెచ్చగొట్టే వ్యాఖ్యల కారణంగానే వైసిపి నాయకులు రెచ్చిపోతున్నారని అన్నారు. జనసేన పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని కులాల కలుపుగోలు జనసేన పార్టీ సిద్ధాంతాలని జనసేన పార్టీకి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సోదర సమానులని బండి రామకృష్ణ అన్నారు. అర్ధరాత్రి 11వ డివిజన్ లో దళిత సోదరులు నిర్మించిన జనసేన పార్టీ జెండా దిమ్మను కూల్చి జనసేన పార్టీకి చెందిన దళిత నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులపై కేసులు కట్టించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తోట యశ్వంత్ అనే జనసైనికుడిని జడ్పీ కళ్యాణ మండపంలో బంతిలో కూర్చొని భోజనం చేస్తున్న యశ్వంత్ పై వైసీపీ నాయకులు దాడి చేసి గాయపరిచింది వాస్తవం అని ఇలా చెప్పుకుంటూ పోతే పేర్ని నాని చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావని అన్నారు.ఘర్షణలను కులాలకు ఆపాదించడం తద్వారా లబ్ధి పొందాలనుకోవడం పేర్ని నానికి వెన్నతో పెట్టిన విద్య అని సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ వాస్తవాలు తెలుస్తున్నాయని పేర్ని నాని మాటలు ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని తన ఉనికిని చాటుకోవడానికి పేర్నినాని ఎంతకైనా తెగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల పట్టణ వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## వెల్లంపల్లి చౌకబారు ఆరోపణలు మానుకోవాలి

**ఎంపీని విమర్శించే అర్హత నీకు లేదు**

**రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):**విజయవాడ ఎంపి కేశినేని శివనాద్ (చిన్ని) పై వెల్లంపల్లి శ్రీనివాస్ చౌకబారు ఆరోపణలు మానుకోవాలని, ఆయనను విమర్శించే స్థాయి వెల్లంపల్లికి లేదని ఘాటుగా స్పందించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. దసరా శరన్నవరాత్రులకు దేశంలోని నలుమూలల నుండి కొన్ని లక్షమంది భక్తులు వస్తున్న సందర్భంగా వారికి ఎగ్జిబిషన్, ఆటల పోటీలు తదితర కార్యక్రమాల కోసం ఆయన కృషి చేస్తున్నారని జంపాల సీతారామయ్య తెలిపారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్ లు చౌకబారు మాటలు మానుకోవాలని హితవు పలికారు. విజయవాడ నగర వైభవాన్ని దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పాలనే ఎంతో మంచి సంకల్పంతో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్ (చిన్ని) ప్రయాసపడుతుంటే వైసిపి నాయకులు చూడలేక, ఈర్ష్యతో అర్ధరహితమైన విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దసరా సందర్భంగా కొన్ని లక్షల మంది భక్తులు విజయవాడ వస్తున్న సందర్భంలో భక్తులకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని భక్తులకు అందించాలనే మంచి ఉద్దేశంతో ఎంపి కేశినేని చిన్ని తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. దేవాదాయ శాఖకు డబ్బులు చెల్లించి స్థలాన్ని అద్దెకు తీసుకున్న విషయాన్ని విజయవాడ వైసిపి నాయకులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్ లు రాజకీయం చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అటువంటి నాయకుడి ప్రయాసను, విజయవాడ ప్రజల ఆకాంక్షను అర్ధం చేసుకోలేని వెల్లంపల్లి శ్రీనివాసరావుకు రానున్న కాలంలో విజయవాడ ప్రజలు విజయవాడ నుండి తరిమికొడతారని అన్నారు. దేవాదాయ భూముల గురించి మాట్లాడే అర్హత వెల్లంపల్లికి లేదని ఆయన అన్నారు. నువ్వు దేవాదాయ మంత్రిగా ఉన్న సమయంలో అనేక దేవాలను వైసిపి ప్రభుత్వం ధ్వంసం చేసిన సమయంలో వెల్లంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్ లు ఏంచేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాల నుండి, దేవాలయాలకు చెందిన ఎన్నో భూములను వైసిపి నాయకులు దోచుకున్నారని ఆయన అన్నారు.

## డిఎన్ఆర్ వ్యాఖ్యలను ఖండించిన జనసేన నాయకులు.

**పార్టీలో పదవి లేని వాడు చేసిన పనిని పార్టీకి అంటగట్టకండి.**



**కైకలూరు** సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ) కైకలూరు సీతారామ ఫంక్షన్ హాల్ లో జనసేన నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఇద్దరి మధ్య గొడవను రెండు కులాల మధ్య గొడవగా,జనసేన పార్టీ గొడవగా సృష్టిస్తున్నారని దీనిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని జనసేన పార్టీ నాయకులు అన్నారు. జనసేన పార్టీ అంటే దళితుల పార్టీ అని, జనసేన ఎప్పుడు దళితుల కోసం పోరాడడంలో ముందుంటుందని, నియోజకవర్గంలో దళితులకు మరియు కాపులకు మంచి సంబంధాలు ఉన్నాయని నియోజకవర్గం లో ఇటువంటి గొడవలు ఎప్పుడు జరగలేదని, ఈ గొడవకు పార్టీకి సంబంధం లేదని జనసేన నాయకులు అన్నారు. జనసేన పార్టీలో పదవిలేని ఒకరు చేసిన పనిని జనసేన పార్టీకి అంటగట్టడం సరైన పద్ధతి కాదని జనసేన కైకలూరు మండల అధ్యక్షుడు ముమ్మరెడ్డి నాగమల్లేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల జనసేన అధ్యక్షులు ముమ్మరెడ్డి నాగమల్లేశ్వరరావు, జనసేన నాయకులు పచ్చిగోళ్ళ చలపతి, ముదినేపల్లి జనసేన నాయకులు ఏ ఎన్ బాబు, పైడిపాటి శివశంకర్, పుప్పాల సూర్యప్రకాశరావు, పెరుగు నాగరాజు, మరియు నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల పై చర్చించారు

## భారతదేశంలో తొలిసారి.... అల్ట్రా-ఫాస్ట్ క్యూ -డాట్ అబ్లేషన్ విధానంతో కార్డియాలజీ రంగంలో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ ప్రవేశం



**కూకట్ పల్లి, సెప్టెంబర్13(వార్తాప్రభ):**శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ అట్రియల్ ఫైబ్రిలేషన్ ఏ.ఎఫ్ చికిత్స కోసం అత్యాధునిక అల్ట్రా-ఫాస్ట్ క్యూ-డాట్ అబ్లేషన్ టెక్నాలజీని విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఈ విప్లవాత్మక శస్త్రచికిత్సా విధానం దక్షిణాసియా మరియు భారతదేశంలో తొలిసారిగా అమలు కావడం విశేషం.ఈ పద్ధతిని ప్రొఫెసర్ డా. వి. ఎస్. రామచంద్ర, చీఫ్ కార్డియాలజిస్ట్, ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ మరియు శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ చైర్మన్ నేతృత్వంలో నిపుణుల బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఇప్పటివరకు ఏడుగురు రోగులు ఈ సాంకేతికతతో చికిత్స పొందారు.ఇది భారతీయ హృదయ శాస్త్రంలో ఒక మైలురాయిగా నిలిచింది.అట్రియల్ ఫైబ్రిలేషన్ అనేది గుండె అసమానంగా వేగంగా కొట్టుకునే పరిస్థితి. ఇది స్ట్రోక్,హార్ట్ ఫెయిల్యూర్ అనేక సమస్యలకు దారితీసే ప్రమాదం కలిగి ఉంటుంది.క్యూ-డాట్ అబ్లేషన్ సిస్టమ్ ఆధునిక సాంకేతికతతో రూపొందించబడింది. దీని ప్రధాన ప్రయోజనాలుఅధిక శక్తి, ఉష్ణోగ్రత నియంత్రిత రేడియో ఫ్రీక్వెన్సీ ఎనర్జీతో గుండెలోని లోపభూయిష్ట ఎలక్ట్రికల్ సిగ్నల్స్‌ను ఖచ్చితంగా సరిచేయగలదు.సాధారణ అబ్లేషన్ పద్ధతితో పోలిస్తే సమయం తక్కువగా పడుతుంది, రేడియేషన్ ప్రభావం కూడా తగ్గుతుంది.రోగులు వేగంగా కోలుకోవడంతో పాటు, తక్కువ సమస్యలు ఎదుర్కొని,దీర్ఘకాలంలో మెరుగైన ఫలితాలను పొందుతారు.క్యూ-డాట్ అబ్లేషన్‌తో, సాంప్రదాయ అబ్లేషన్‌తో పోలిస్తే సగం సమయంలోనే శస్త్రచికిత్స పూర్తి చేయగలుగుతున్నాం. దీని వల్ల రోగికి తక్కువ ఒత్తిడి, తక్కువ ప్రమాదం, వేగవంతమైన కోలిక సాధ్యమవుతుందని డా. వి. ఎస్. రామచంద్ర తెలిపారు.మా రోగులకు అత్యాధునిక కార్డియాక్ కేర్ అందించడంలో ఇది ఒక ముందడుగు. ఇలాంటి ఆవిష్కరణలను భారతదేశంలో మొదటగా ప్రవేశపెట్టడం మాకు గర్వకారణం అన్నారు. శనివారం నిజాంపేట్ లోని హెూలిస్టిక్ హాస్పిటల్ లో మీడియా సమావేశంలో,డా.వి.ఎస్. రామచంద్ర ఈ సాంకేతికతను వివరించి,దాని పనితీరును చూపించనున్నారు.అనంతరం,ఈ చికిత్స పొందిన రోగులు తమ అనుభవాలను పంచుకుంటారు.

**భారతీయ కార్డియాలజీకి కొత్త దశ** ఈ విజయంతో,భారతదేశానికి అత్యాధునిక గ్లోబల్ కార్డియాక్ ఇన్నోవేషన్స్‌ను అందించడమే కాకుండా, రోగుల ఆరోగ్యాన్ని కేంద్రంగా ఉంచిన హెూలిస్టిక్ హెల్త్‌కేర్ అందించడంలో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ మరో ముందడుగు వేసింది.శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్‌లో,మా లక్ష్యం కేవలం వ్యాధి చికిత్స కాదు,ఆధునిక సాంకేతికతతో కూడిన కరుణతో కూడిన సేవల ద్వారా రోగుల జీవితాలను మార్చడం అని డా.వి.ఎస్.రామచంద్ర అన్నారు.

## శానిటేషన్ టెండర్లలో భారీ అవినీతి

**వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ ఆరోపణ**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో 7 ప్రధాన దేవాలయాల్లో శానిటేషన్ టెండర్ పేరు మార్చి ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ పేరిట ఒక్కరికే కట్టబెట్టేందుకు వీలుగా జీవో ఆర్టీ నెంబర్ 1014 జారీ చేశారు. శ్రీకాళహస్తి, శ్రీశైలం, కాణిపాకం, విజయవాడ దుర్గమ్మ ఆలయం, ద్వారకా తిరుమల, అన్నవరం, సింహాచలం ఆలయాల్లో శానిటేషన్ టెండర్‌ని తిరుపతికి చెందిన భాస్కర్‌నాయుడు అనే వ్యక్తికి కట్టబెట్టింది. గతంలో ఈ ఏడు ఆలయాలకు శానిటేషన్ ఖర్చు రెండేళ్లకు రూ. 50 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు ఏకంగా రూ.100 కోట్లకు కట్టబెడుతూ శానిటేషన్ టెండర్లు కేటాయిస్తూ జీవో ఇచ్చారని వైసీపీ నాయకులు పోతిన ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు సీఎంగా ఇదే భాస్కర్ నాయుడుకి చెందిన పద్మావతి హాస్పటాలిటీ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కంపెనీకి ఏడు ప్రధాన ఆలయాల్లో శానిటేషన్ వర్కుల పేరిట దోచిపెట్టారని ఆరోపించారు. వైయస్ జగన్ సీఎం అయిన తర్వాత 7 ఆలయాల్లో వేర్వేరుగా టెండర్లు నిర్వహించి ప్రజాధనాన్ని వృథా కాకుండా కాపాడితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి అదే భాస్కర్ నాయుడికి రూ. 50 కోట్ల లోపు ఇచ్చిన పనులను ఏకంగా రెండింతలు పెంచేసి రూ. 100 కోట్లకు ఒక్కడికే కట్టబెట్టేశారు. గతంలో ఉన్న కాంట్రాక్టర్లు శానిటేషన్ పనులు సరిగా చేయడంలేదని, జీతాలు, పీఎఫ్‌లు, ఈఎస్‌ఐలు సరిగా ఇవ్వడం లేదని, డ్రెస్ కోడ్ పాటించడం లేదని సాకు చూపించి భాస్కర్ నాయుడికి టెండర్లు కట్టబెట్టేశారు. అయితే ఇదే భాస్కర్ నాయుడు కాంట్రాక్టర్ గా ఉండి నిబంధనలు పాటించడం లేదని ఆయన మీద లోకాయుక్తాలో కేసులు పెట్టి విచారణ జరిపిన విషయాన్ని ఈ ప్రభుత్వం విస్మరించి ఏకపక్షంగా కాంట్రాక్టు కట్టబెట్టడం దారుణం కదా అని పోతిన ప్రశ్నించారు. పైపెచ్చు ఈ ఏకపక్ష టెండర్లను ఏడు ఆలయాలకు చెందిన ఈవోలు కూడా వ్యతిరేకించకపోవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నోరెత్తకుండా వారి మీద ఎవరు ఒత్తిడి చేశారు.

**శానిటేషన్ టెండర్లు రద్దు చేయాలి** ఈ టెండర్లను భాస్కర్ నాయుడికి టెండర్లు కట్టబెట్టే కుట్రతో ఫ్రీ బిడ్ వేయడానికి 15 మంది కాంట్రాక్టర్లు వచ్చినా ఆరుసార్లు టెండర్లు వాయిదా వేశారు. ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌లో ఇండియా స్థాయిలో అనుభవం ఉండాలన్న కొత్త నిబంధన చేర్చి భాస్కర్ నాయుడికి కట్టబెట్టేశారు. చిట్టచివరికి టెక్నికల్ బిడ్‌లో భాస్కర్ నాయుడికి చెందిన పద్మావతి సర్వీసెస్‌తో పాటు చైతన్య జ్యోతి సర్వీసెస్ మిగిలింది. కానీ చైతన్య జ్యోతికి అనుభవం లేదన్న కారణంతో వారిని తిరస్కరించారని వివరించారు. టెక్నికల్ బిడ్‌లో ఒక్కరే ఉంటే నిబంధనలకు విరుద్ధంగా ఆ ఒక్క టెండర్‌కే ప్రైస్ బిడ్ ఎలా కట్టబెట్టారో చెప్పాలి. టెండర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు మ్యాన్ పవర్ సప్లైకి రూ. 78 కోట్ల లోపు టెండర్ వేయాలని, అదనంగా మెయింటినెన్స్, సర్వీస్ చార్జికి నిబంధనలు పెట్టారు. కానీ జీవోలో మాత్రం ఆ రూ. 78 కోట్ల ప్రస్తావన ఎందుకు తేలేదు. కేవలం సర్వీస్ చార్జికి రూ. 16 కోట్లు కట్టాలని మాత్రమే చెప్పారు. ఇదంతా పాప భీతి లేకుండా దేవుడి సొమ్ము లేకుండా చేస్తున్న అవినీతి. ఈ టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గత వైయస్సార్సీపీ హయాంలో జరిగినట్టు వేర్వేరుగా 7 ఆలయాలకు శానిటేషన్ టెండర్లు పిలవాలన్నారు.

**వారాహి డిక్లరేషన్ ఏమైంది పవన్..?** పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్ ప్రకటించి హిందూ ఆలయాలను, ఆస్తులను పరిరక్షిస్తానని వాగ్ధానం చేశారు. అయితే కూటమి ప్రభుత్వంలో ఆలయ భూములను దోచుకుతింటుంటే ఆయన మాత్రం నిద్రపోతున్నారని దుయ్యబట్టారు. ఆలయాల్లో వరుసగా అపచారాలు జరుగుతున్నా ఆయన నోరెత్తడం లేదు. సనాతన ధర్మం ముసుగులో ఆలయ భూములు కొట్టేస్తున్న వారికి అండగా నిలబడుతున్నారు. ఆలయ భూ దోపిడీపై పవన్ కళ్యాణ్ స్పందించాలి. ఓజీ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ గొడుగు వేంకటేశ్వర స్వామికి చెందిన ఈ 40 ఎకరాల భూముల్లోనే ఏర్పాటు చేస్తున్నారని ప్రచారం జరుగుతోందన్నారు. ఇది నిజమో కాదో ఆయనే చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## బూడిదపై నిజమైన పోరాటం చేద్దాం కలిసి రండి

**● లోకల్ లారీ ఓనర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం ● బూడిద కాలుష్యంపై అధికారులకు ఫిర్యాదు ● అనధికార బూడిద డంపు లోకల్ లారీలకు పంచుతాం ● ఎమ్మెల్యే బూడిదను, మైలవరాన్ని దోచుకుంటున్నాడు**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):**లారీ ఓనర్స్ చేస్తున్న ఉద్యమానికి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, నిజమైన పోరాటం చేసి బూడిద దోపిడిని అరికడదామని పిలుపునిచ్చారు మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్. ఇబ్రహీంపట్నం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాటం ముసుగులో కొందరు అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిజమైన కాలుష్య బాధిత గ్రామాల లారీ ఓనర్లకు న్యాయం చేసేందుకు పోరాటం చేస్తామని అన్నారు. వీటిపిఎస్ కాలుష్యంతో ప్రజలు మంచినీరు - పీల్చే గాలి కలుషితమైందన్నారు.ఎన్టీటీపీస్ యాజమాన్యం వెంటనే బాధ్యత తీసుకుని, బాధిత గ్రామాలను దత్తతు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బూడిద టెండర్ ద్వారా వచ్చే సుమారు 150 కోట్ల రూపాయల ఆదాయాన్ని కాలుష్య ప్రభావిత ప్రాంతాలకు ఖర్చు చేయాలన్నారు.సోమవారం నాడు బూడిద సమస్య పై కలెక్టర్,పోలీస్ కమీషనర్,నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు ఫిర్యాదు చేస్తామన్నారు.సీఎం, డిప్యూటి సీఎం,గవర్నర్, పవర్



మినిస్టర్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు సమస్యను లేఖ ద్వారా పోస్ట్ ఫిర్యాదు చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బూడిద ను మైలవరం నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు.బుధవారం మూలపాడు లో ఉన్న అక్రమ బూడిద డంప్ యార్డ్ నుండి స్థానిక లారీలకు ఉచితంగా లోడింగ్ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు, నాగిరెడ్డి, గుంజ శీను, స్థానిక వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## నారాయణపురం గ్రామంలో మహిళ అదృశ్యం

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):**కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఈరక్క అనే మహిళ వారం రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు శనివారం కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## నూతన కృష్ణాజిల్లా ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు.



**మచిలీపట్నం సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాల ఎస్పీలను బదిలీలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీనిలో భాగంగా కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు బదిలీపై కృష్ణాజిల్లా ఎస్పీగా నియమితులయ్యారు.

## వివాహ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ను ఆహ్వానించిన గౌస్ బాషా



**కనిగిరి సెప్టెంబర్ వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మాజీ సర్పంచ్ కీర్తిశేషులు షేక్ నబీ సాహెబ్ మనవడు షేక్ గౌస్ బాషా శ్రీమతి మహబుల దంపతుల ప్రథమ పుత్రుడు ఇమ్రాన్ వివాహ వేడుకలు ఈనెల 26వ తేదీ వివాహము, 28వ తేదీ రిసెప్షన్ కార్యక్రమానికి పాల్గొనవలసినదిగా కనిగిరి లోని అమరావతి గ్రౌండ్స్ లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆహ్వానించారు. పామూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, పామూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## నిమ్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):** సీజన్లో వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల పరిధిలోనికేతనకొండ గ్రామంలో నిమ్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని మరియు గ్రామాలలో మలేరియా, డయేరియా వంటి వ్యాధులు ఉండటం వల్ల ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్ లో జనరల్ మెడిసిన్ ,జనరల్ సర్జరీ, ఎముకల, స్త్రీల నిపుణులు, పీడియాట్రిక్, ఆప్తమాలజీ, దంత వైద్య నిపుణులు మరియు చెవి ముక్కు వైద్య అనుభవజ్ఞులైన డాక్టర్లు పాల్గొని పరీక్షలు నిర్వహించారు. క్యాంప్ లో 220 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పత్రి లేపాక్షి రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి గోపాలరావు మరియు పార్టీ సీనియర్ నాయకులు పత్రి చలపతిరావు నిమ్రా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, ఏవో ఖాజా పఠాన్ పాల్గొన్నారు.

## డాక్టర్ చింతాడ ప్రవల్లి కు తెలంగాణ పీజీ పరీక్షలో సెకండ్ ర్యాంక్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):**బిహెచ్ఎంఎస్ ఎండి పీజీ పార్ట్ 1 పరీక్షలలో డాక్టర్ చింతాడ తెలంగాణ స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించింది అరుదైన గౌరవం దక్కించుకుంది. ఆర్గాన్ ఆన్ ఆఫ్ మెడిసిన్ అండ్ ఫిలాసఫీ లో తెలంగాణ స్టేట్ రెండో ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన డాక్టర్ చింతాడ ప్రవల్లికకు హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మెడిటోరియస్ 2025 గాను ఈ అవార్డు లభించింది. తెలంగాణలోని చిల్లసాగర్ సిద్దిపేట జిల్లాలో గల హంస హెూమియోపతి మెడికల్ కళాశాలలో నిర్వహించిన పార్ట్ వన్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన డాక్టర్ చింతాడ ప్రవల్లికకుపలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా తండ్రి డాక్టర్ చింతాడ బ్రహ్మానందరావుకు ముగ్గురు ఆడపిల్లలను వైద్య సేవకి అంకితం చేసి వైద్య విద్యను అభ్యసింప చేశారన్నారు. పేద ప్రజలకు వైద్యం అందించాలనే సదుద్దేశంతో హెూమియో పతి వైద్యాన్ని అభ్యసించినట్లు తెలిపారు.

# సామాన్యుడిని దేవస్థాన చైర్మన్ చేసి సత్తా చాటిన వెనిగండ్ల...

- ఒక సామాన్య కార్యకర్తను కొండలమ్మ గుడి చైర్మన్ చేసిన ఎమ్మెల్యే
- గుడివాడ ఎమ్మెల్యే రాము మాట ఇచ్చిన మోహన్‌కే ఆలయ చైర్మన్



**గుడ్లవల్లేరు: సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** కార్యకర్తే పార్టీకి జీవగర్ర అని రాజకీయ నాయకుల మాటలు నీటి మూటలుగా మైకుల్లో ప్రసంగాలకే పరిమితమవుతాయి. కాని నేటి రాజకీయాల్లో ఆ ఊకదంపుడు ఉపన్యాసాలకు విభాన్నంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాత్రం తన సత్తాను చాటారు. తనను నమ్మి తన గెలుపు కోసం తన వెంట ఎన్నికల్లో తిరిగిన ఒక కుగ్రామానికి చెందిన ఒక సామాన్య కార్యకర్తను రూ. 2కోట్ల వార్షికాదాయం వచ్చే ప్రఖ్యాతి గాంచిన శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆలయానికి చైర్మన్‌ను చేశారు. పార్టీకి పని చేసిన కార్యకర్తలకు విలువను ఇవ్వటం అంటే ఇదేరా! అంటూ పలువురు రాజకీయ నాయకులు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఈ చైర్మన్ పదవిని ఎమ్మెల్యే రాము పట్టుబట్టి గుడ్లవల్లేరు మండలం కట్టవానిచెరువు శివారు చింతలగుంటకు చెందిన ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్)కు పట్టం గట్టారు. ఇక టీడీపీ కార్యకర్తల ఆనందానికి అవధులు లేవు. నాయకుడంటే ఎమ్మెల్యే రాము అంటూ...మోహన్‌కు వచ్చిన పదవి తమకే వచ్చినంత ఆనందంగా అన్ని వర్గాల వారు పండగ చేసుకుంటున్నారు.

**కొండలమ్మకు సేవలు చేసే అదృష్టం...**కొండలమ్మకు సేవలు చేయాలంటే కాబోయే చైర్మన్‌కు అదృష్టం ఉండాలి. అలాంటి కొండలమ్మ ఆశీస్సులు టీడీపీలో మోహన్‌కి లభించాయి. అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి వరకు ఎమ్మెల్యే అడుగుజాడల్లోనే నడుస్తూ...ఆయన చెప్పిన మాటే పరమావధిగా అడుగులు ముందుకు వేస్తున్న మోహన్‌కు కొండలమ్మ ఆలయ చైర్మన్ పదవి వరించనుందన్న మాట అన్ని వర్గాల్లో హర్షం వ్యక్తమవుతుంది. ఈ ఆలయానికి ధర్మకర్తల మండలి విషయంలో ఎప్పటి నుంచో చైర్మన్ నాదంటే...నాదంటూ టీడీపీ నాయకులు ఎందరో పోటీ పడుతూ వచ్చారు. కాని ఎమ్మెల్యే రాము తాను మాట ఇచ్చిన మోహన్‌కే ఆ పదవిని కట్టబెట్టి పని చేసిన కార్యకర్తకు విలువను పెంచారన్న వాదనలు వినబడుతున్నాయి. గత నెల ఈ ఆలయ కమిటీకి నోటిఫికేషన్‌ను అధికారులు విడుదల చేయటంతో ఈ ఆలయ చైర్మన్‌పై టీడీపీలో చర్చలు తారాస్థాయికి చేరాయి. కాని ఎట్టకేలకు ఎమ్మెల్యే వెనిగండ్ల గెలుపుకు ఎన్నికల్లో అత్యంతగా కృషి చేసిన మోహన్‌కే చైర్మన్ ఇచ్చారన్న వాదనలు ఎక్కువగా ఉన్నాయి. మోహన్ పేరు ఇపుడు చైర్మన్‌గా అందరిలో మారుమ్రోగిపోతుంది. అదే మోహన్ సామాజిక వర్గానికి చెందిన ఒక నలుగురైదుగురు టీడీపీ నేతల పేర్లు మాత్రం గతంలో వినబడినా...నూతన పాలకవర్గం పేర్లు రాగానే ఆ ప్రచారానికి తెర పడిపోయింది. ఇపుడు ఎక్కడ చూసినా ఎమ్మెల్యే రాము నియమించిన చైర్మన్‌గా ఈడె మోహన్ పేరే వినబడుతుంది. ఎమ్మెల్యే రాము గెలుపు కోసం నిజాయితీగా పని చేసిన వారిలో మోహన్ ఒకరు కావటంతో ఈ పదవి ఆయన్ను వరించింది. అలాగే గుడ్లవల్లేరు మండలంలోని టీడీపీ నాయకుల్లో అందరి మద్దతు కూడా మోహన్‌కే మెండుగా ఉంది. పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ నాయకుల మెజార్టీ మోహన్‌కే ఈ పదవికి బలం చేకూర్చటంతో ఈ చైర్మన్‌ను ఇచ్చేందుకు ఎమ్మెల్యే వెనిగండ్లకు సుగమం అయ్యింది. నూతన పాలకవర్గానికి సంబంధించిన జీవో శనివారం ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 17వ తేదీన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం జరుగనుంది.

# పీపుల్ సెంట్రిక్ గా ఉండాలి

## నూతన కలెక్టర్ అన్సారీయా



**గుంటూరు,సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా యంత్రాంగం ప్రజా కేంద్రీకృతంగా (పీపుల్ సెంట్రిక్) గా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ గా శనివారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో తన మనోగతాన్ని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం చక్కటి టీమ్ వర్క్ తో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. టీమ్ వర్క్ తో పనిచేసినపుడు సాధ్యం కానిది లేదని ఆమె అన్నారు. ప్రతి లక్ష్యంను సాధించాలని ఆమె చెప్పారు. ప్రజల కేంద్రీకృతంగా పాలన సాగుతుందని, అధికారులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండాలని ఆమె ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇస్తున్న సంగతిని ఆమె గుర్తుచేసారు. పి.జి.ఆర్.ఎస్ లో వచ్చే వినతులలో మన పరిధిలో పరిష్కారం చేయలేనివి వచ్చినపుడు స్పష్టంగా అర్జీదారుకు తెలియజేయాలని ఆమె ఆదేశించారు. కొన్ని సందర్భాల్లో ఎక్కువ సార్లు రీ ఓపెన్ జరుగుతున్నాయని, అటువంటి పరిస్థితులు ఉండకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి స్పష్టంగా విచారణ చేసి పరిష్కరించాలని ఆమె అన్నారు. విజన్ ఆంధ్రా కార్యాచరణ ప్రణాళికను అన్ని రంగాలకు తయారు చేయడం జరిగిందని, వాటిని తప్పకుండా సాధించుటకు కృషి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన కి పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలని ఆమె అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల దృక్పథం ఏ విధంగా ఉందో ప్రజల నుంచి స్పందనను వివిధ మాధ్యమాల ద్వారా సేకరిస్తుందని అన్నారు. ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆమె చెప్పారు. జిల్లాను అభివృద్ధి పథంలో ఉన్నతంగా ఉంచుటకు సమష్టి కృషితో సాధ్యమని, అందుకు సానుకూల దృక్పథంతో అధికారులు పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డొంక రహదారుల వెడల్పుకు అందరూ సహకరించి

# మల్లవల్లి డొంక రోడ్డులోని ఆక్రమణలను సర్వే ద్వారా తక్షణం తొలగించండి : ఆర్డీవో, గుడివాడ



**గుడివాడ : సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** బాపులపాడు మండలం, మల్లవల్లి గ్రామంలోని పారిశ్రామికవాడ సమీపంలోగల విశ్వశ్రీ ప్రొటీన్ పరిశ్రమకు వెళ్ళే రహదారిలో కొందరు అభివృద్ధి నిరోధకులు ఆక్రమణలకు పాల్పడి పరిశ్రమకు వెళ్ళే రోడ్లు వెడల్పుకు ఆటంకం కలిగిస్తున్న నేపధ్యంలో శుక్రవారం విశ్వశ్రీ ప్రొటీన్ డైరెక్టర్ దుక్కిపాటి వెంకట కృష్ణారావు వినతి మేరకు గుడివాడ ఆర్డీవో 'బాలసుబ్రహ్మణ్యం డివిజనల్ సర్వేయర్కు మల్లవల్లి గ్రామంలోని డొంకరోడ్లు సర్వే చేసి ఆక్రమణలు తొలగించి పరిశ్రమకు వెళ్ళే రహదారి అభివృద్ధికి సహకరించి తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు.

# యూనిటీ ఫార్మసి కళాశాలలో హెటిరో డ్రగ్స్ లాబరేటరీ ఆధ్వర్యంలో నియామకాలు



**యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్రం శివారులోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం చివరి సంవత్సరం ముగిసిన విద్యార్థులకు హెటిరో డ్రగ్స్ లబరేటరీ ప్రాంగణ నియమాకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించినారు. ఇట్టి ప్రాంగణ నియమ కాలలో 12 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ ఏ ప్రభాకర్ రెడ్డి గారు, కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి గారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత గారు ప్రాంగణ నియమకాలలో ఎన్నికైనటువంటి విద్యార్థిని విద్యార్థులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో శ్రీమతి సునీత, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, నాగరాజు, అహ్మద్, ప్రియాంక, అమర్నాథ్, పారిజాత, అమూల్య, మహేష్, రవీందర్, కృష్ణ మరియు హెటిరో డ్రగ్స్ లబరేటరీ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ బృందం పాల్గొన్నారు.

# మేము సైతం.. సేవా సమయాన్ని పొదుపు చేస్తాం..

**- టైమ్ బ్యాంక్ ఓ వినూత్న కార్యక్రమం - ఒకరికి చేసే సేవతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**విజయవాడ, సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజంలో భాగమైన మనం సామాజిక బాధ్యతతో ఒకరికి చేసే సేవ వెలకట్టలేనిదని.. దేశంలోనే మొదటిసారిగా ఎన్‌టీఆర్ జిల్లాలో టైమ్ బ్యాంక్ – మేము కూడా పేరుతో ఓ వినూత్న కార్యక్రమాన్ని పైలట్ ప్రాతిపదికన అమలుచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో టైమ్ బ్యాంక్ కార్యక్రమంపై యువ వాలంటీర్లకు వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యువ వాలంటీర్లు సమాజానికి ఏదో ఒక రూపంలో సేవ చేస్తే.. వారు ఎంత సమయం పాటు సేవ చేశారనే దాని ఆధారంగా ఆ సమయం టైమ్ బ్యాంక్‌లో కాయిన్ల రూపంలో జమవుతాయని.. వారు సంపాదించిన టైమ్ కాయిన్లను వాలంటీర్లు లేదా వారి కుటుంబ సభ్యులు అవసరమైనప్పుడు వినియోగించుకోవచ్చని వివరించారు. విశేష సేవలందించిన వాలంటీర్లకు డిజిటల్ సర్టిఫికెట్లు, మెరిట్ బ్యాడ్జీలు కూడా ప్రదానం చేయనున్నట్లు వివరించారు. టైమ్ బ్యాంకు కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా విజయవాడ రైల్వే స్టేషన్, పీఎన్ బస్‌స్టేషన్, ప్రధాన రైల్వే స్టేషన్లలో అమలుచేయనున్నట్లు తెలిపారు. నాలుగు వారాల పాటు ప్రయోగాత్మకంగా అమలు చేసిన తరువాత వాలంటీర్ల అభిప్రాయాలను సేకరించి, అనంతరం మొత్తం జిల్లా మొత్తానికి ఈ వినూత్న విధానాన్ని అమలుచేయనున్నట్లు తెలిపారు. యువతలో సేవా భావాన్ని పెంపొందించేందుకు, బంగారు భవిష్యత్తుకు నిర్మాతలుగా తీర్చిదిద్దేందుకు ఈ విధానాన్ని అమలుచేయనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ డా. బి.కీర్తి.. ఈ వినూత్న విధానం విధివిధానాలు, డిజిటల్ మానిటరింగ్, డ్యాష్‌బోర్డు, ఈ–సర్టిఫికేట్ తదితరాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అగిరిపల్లి)కి చెందిన 45 మంది విద్యార్థులతో పాటు డా. నాగసుధారాణి, డా. శ్రీలత, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి - ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**కనిగిరి సెప్టెంబర్ 13 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పంచాయతీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వర్షాల నేపధ్యంలో గ్రామాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో మంచినీటి వసతి, వీధిలైట్లు, పారిశుధ్యం పై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, పంచాయితీ కార్యదర్శి అరవింద రెడ్డి, సీఐ భీమా నాయక్, ఎస్ఐ కిషోర్ బాబు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యాదవ రమా శ్రీనివాసులు, పిఏసిఎస్ చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాసులు, బండ్ల నారాయణ , ప్రభుత్వ అధికారులు,తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొల్లి బాబిని అరెస్టు చెయ్యాలి లేనిపక్షంలో దళిత ఉద్యమాలు చేస్తాం.

## అజయ్ ని పరామర్శించిన నవ ఆశ్రయం ఫౌండేషన్ సభ్యులు.




**కైకలూరు సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ)** విచక్షణ రహితంగా దాడులకు పాల్పడటం దానగుడెం దళిత యువకులు తీవ్రంగా గాయపడిన అజయ్ ఇంటికి వెళ్లి గుడ్లవల్లేరు నవాశ్రయం ఫౌండేషన్ సభ్యులు దాసి సత్యనారాయణ, దారా శివాజీలు వారి బృందంతో శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అజయ్ బాబు పై అతికిరాతంగా దాడి చేయడం దారుణమని, ఈ ఘటన



సోషల్ మీడియా ద్వారానే తెలుసుకొని దానగూడెం వాసులకు మద్దతు తెలపడానికి రావడం జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ఆలోచన విధానంతో రాజ్యాంగ హక్కుల పోరాటానికి శిఖనంగా బాధితులకు న్యాయం చేయాలని, ఘటనకు కారుకులైన కొంతమందిని అరెస్ట్ చేశారని, ఇంకొక వ్యక్తి కొల్లి బాబీ ఉన్నారని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. లేని పక్షాన రాష్ట్రమంతటా దాన గూడెం ఉద్యమం పేరున ఉద్యమాలు చేస్తామన్నారు. దళితుల జోలికి వస్తే సహించేది లేదన్నారు. దోషులను చట్ట ప్రకారం శిక్షించాలని, ఇలా వరుసగా ఎక్కడో చోట ఏదో ఒకచోట జరుగుతున్న దాడులకు రాబోయే రోజుల్లో ప్రజలు రోడ్డు మీదకు వచ్చి తమ గళాన్ని వినిపించే పరిస్థితులు తీసుకురావడం దానికి దాడులు కారణం కావడం అంత మంచిది కాదన్నారు. బాధిత కుటుంబాలకు భరోసాగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో ఈదా ముకుందా, చిలంకుర్తి రవి, రామ్నాథ్ కోటి, ప్రశాంత్, కల్లేపల్లి కిరణ్, దాసి దామోదర్ రావులు వున్నారు.

# 2025 జాతీయ స్థాయిలో జరిగిన ప్రిజన్ హైజీన్ లో మూడో స్థానం

## రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం కాంస్య పతకం- ఎస్ రాహుల్




**రాజమహేంద్రవరం,, సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని అప్పాలో ఇటీవల నిర్వహించిన 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్–2025లో జాతీయ స్థాయిలో జరిగిన ప్రిజన్ హైజీన్ పోటీలో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి కాంస్య పతకం సాధించిందనీ కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ స్వీకరించామన్నారు. జైళ్లలో పరిశుభ్రత, ఆరోగ్యకర వాతావరణం కల్పించడంలో కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం సాధించిన ఈ విజయాన్ని సిబ్బంది సమష్టి కృషినీ రాష్ట్ర జైళ్ల శాఖ ఉన్నతాధికారులు అభినందించారనీ తెలిపారు. ఈ పురస్కారంతో రాష్ట్ర జైళ్ల శాఖకు గౌరవం చేకూరిందని కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ తెలియ చేశారు.

# అక్టోబర్ 12,13 నా జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి - సిఐటియు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):**అక్టోబర్ 12, 13 తేదీల్లో కొండపల్లిలో జరుగుతున్న సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 12వ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. వెంకటేశ్వరరావు,ఎన్ సిహెచ్ శ్రీనివాస్, మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి యం. మహేష్,జిల్లా కోశాధికారి ఎం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి నరసింహారావు , జిల్లా కమిటీ సభ్యులు పి అప్పారావు తదితరులు తెలియజేశారు. మహాసభల జయప్రదం కోసం ఆహ్వాన సంఘం ఏర్పడి సన్నాహాలు చేస్తున్నది. తొలుత సెప్టెంబర్ 14,15 తేదీల్లో ఈ మహాసభలు జరపాలని నిర్ణయించినప్పటికీ ఇంకా కొన్ని అనుబంధ సంఘాల రాష్ట్ర మహాసభలు, వివిధ రంగాల కార్మికులకు సంబంధించిన సమస్యలపై ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపధ్యంలో అనివార్యంగా మహాసభను వాయిదా వేసి అక్టోబర్ 12,13 తేదీలలో జరపాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కావున సిఐటియు శ్రేణులు, ఉద్యోగులు, కార్మికులు ఈ మార్పును గమనించాలన్నారు .సిఐటియు ఎన్టీఆర్ జిల్లా మహాసభల జయప్రదానికి కృషి చేయాలని కార్మికవర్గం, శ్రేయోభిలాషులు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ లక్ష్మీ గణపతి ఆశీస్సులు అందరికీ ఉండాలి

## వైసీపీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు





**కిర్లంపూడి, సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ లక్ష్మీ గణపతి ఆశీస్సులు ప్రజలు అందరి పైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన కిర్లంపూడి సంత మార్కెట్ లో వేంచేయున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఉన్న వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యకమాన్ని ముద్రగడ గిరిబాబు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబుకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను గిరిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,ఉప సర్పంచ్ గౌతు జగన్నాధరావు, జిల్లా గౌరీ సంక్షేమ సంఘం నాయకులు కాళ్ళ సత్యన్నారాయణ, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదము స్వీకరించారు. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు.

# 50,000 విరాళం అందించిన మాగంటి సత్యనారాయణ చౌదరి

**విస్సన్నపేట సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల తొలి తెలుగుదేశం పార్టీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మాగంటి కృష్ణమోహన్ అన్నయ్య శోభన ప్రసాద్ కుమారుడు సత్యనారాయణ చౌదరి తెలుగుదేశం పార్టీ సొంత భవన నిర్మాణానికి 50వేల రూపాయలు సొమ్మును మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సుబ్బారావు రాయల కు అందించారు. ఈ కార్యక్రమంలో సత్య నారాయణ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తమ కుటుంబం ఎంతో సేవ చేసిందని తమ బాబాయ్ మాగంటి కృష్ణమోహన్ వేమిరెడ్డిపల్లి ఎంపీటీసీగా గెలిచి విసన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా క్రమశిక్షణకు మారుపేరుగా విశేష సేవలు అందించారన్నారు. ఆనాడు విస్సన్నపేట బీసీ కాలనీ తో పాటు మండలంలో పలుచోట్ల పేదలకు పట్టాలు ఇచ్చేందుకు తమ కుటుంబం విశేషమైన కృషి చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీకి తాము ఎప్పుడైనా వెన్నంటే ఉంటామన్నారు. విసన్నపేట మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు రాయల ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం నిర్మాణం జరగటం సొంత ఇంటి నిర్మాణం చేసుకున్నంత మహదానందం తమకు కలిగిందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ పల్లెపా%శీ% రాంబాబు ,మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్రిబోయిన వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు గిరి రెడ్డి, సుధాకర్ ముత్తం శెట్టి వంశీ, తాత కుంట్ల నాయకుడు శ్రీను ,యువ నాయకులు అబ్బినేని మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థలకు మరిన్ని అధికారాలు ఇవ్వాలి

(సి. హెచ్. ప్రతాప్)

భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్దది. కానీ ప్రజాస్వామ్యం కేవలం పార్లమెంట్, అసెంబ్లీ స్థాయిలకే పరిమితమైతే అది అసంపూర్ణం అవుతుంది. ప్రజల అసలైన సమస్యలువిద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, సాగునీరుఅన్నీ గ్రామ స్థాయిలోనే ఉంటాయి. కాబట్టి గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు వంటి స్థానిక సంస్థలు శక్తివంతమవ్వకపోతే ప్రజాస్వామ్యం బలపడదు.

1992లో తీసుకువచ్చిన 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 243వ ఆర్టికల్ కింద గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధ గుర్తింపు లభించింది. అదే సమయంలో 74వ సవరణ పట్టణ స్థానిక సంస్థలకు కూడా చట్టబద్ధ స్థానాన్ని ఇచ్చింది. ఈ సవరణలు ఒక నూతన అధ్యాయం ఆరంభించినా, ఆచరణలో మాత్రం వీటి అధికారాలు పరిమితంగానే ఉన్నాయి. నిధులు, సిబ్బంది, విధానాలు అన్నీ రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులపై ఆధారపడి ఉండటం వల్ల పంచాయతీలు నిజమైన అర్థంలో స్వతంత్రం కాలేకపోతున్నాయి.

243G ఆర్టికల్ ప్రకారం రాష్ట్ర శాసనసభలు పంచాయతీలకు అధికారం ఇవ్వవచ్చు అని ఉన్నా, ఆ అధికారాలు "ఇవ్వవచ్చు" అనే స్థాయిలోనే ఉండటం పెద్ద లోపం. దీనివల్ల పంచాయతీలను నిజంగా శక్తివంతం చేయాలనే కట్టుబాటు రాష్ట్రాలపై లేదు. అందుకే చాలా రాష్ట్రాలలో పంచాయతీలు ఇంకా "గ్రామ స్థాయి మధ్యవర్తులు"గానే మిగిలిపోయాయి.

అసలు అభివృద్ధి వేగంగా జరగాలంటే, నిర్ణయాధికారమే గ్రామస్థాయిలో ఉండాలి. పాఠశాల ఎక్కడ నిర్మించాలి, రహదారి ఎక్కడ వేసుకోవాలి, తాగునీటి సమస్యను ఎలా పరిష్కరించాలి ఇలాంటి ప్రశ్నలకు సమాధానం స్థానిక ప్రజలకే బాగా తెలుసు. కానీ ఇప్పటి పరిస్థితిలో వారు నిర్ణయించలేక, పైస్థాయి అధికారుల అనుమతుల కోసం తలుపు తట్టాల్సి వస్తోంది. ఇది సమయాన్ని వృథా చేస్తుంది, అవినీతికి అవకాశమిస్తుంది.

అదేవిధంగా ఆర్థిక స్వాతంత్ర్యం అత్యంత కీలకం. 243 %ఎ% ఆర్టికల్ ప్రకారం పంచాయతీలకు నిధులు కేటాయించే అధికారాన్ని రాష్ట్రాలు కలిగి ఉన్నా, ఇది చిత్తశుద్ధితో అమలు కాకపోవడం వల్ల పంచాయతీలు ఎప్పుడూ నిధుల కోసం భిక్షాటన చేయాల్సిన పరిస్థితి వస్తోంది. కాబట్టి రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు నిర్దిష్టమైన ఆర్థిక వనరులు కేటాయించడం తప్పనిసరి. శక్తి కేంద్రీకరణ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ఢిల్లీలో లేదా రాజధానిలో కూర్చొని గ్రామ సమస్యలను తీర్చలేరు. వికేంద్రీకరణే ప్రజాస్వామ్యానికి ఆత్మ. గ్రామం అభివృద్ధి చెందితేనే జిల్లా అభివృద్ధి చెందుతుందిబీ జిల్లా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ముందుకు సాగుతుందిబీ రాష్ట్రం బలపడితేనే దేశం శక్తివంతం అవుతుంది.

అందువల్ల ఇప్పుడు సమయం ఆసన్నమైంది. 73వ సవరణకు మరిన్ని దంతాలు జోడించేలా కొత్త రాజ్యాంగ సవరణ అవసరం. స్థానిక సంస్థలకు స్పష్టమైన అధికారాలు, నిర్దిష్ట నిధులు, పరిపాలనా స్వాతంత్ర్యం కల్పించడం ఇక తప్పనిసరి. ఇది ఒక రాజకీయ సంకల్పం కాదు, ప్రజాస్వామ్యాన్ని బలపరచే ఆవశ్యకమైన మార్గం.

ప్రజల చేతుల్లో శక్తి ఉండాలి. "గ్రామ స్వరాజ్యం" అనే మహాత్మా గాంధీ స్వప్నం నేడు ఇంకా సగం మాత్రమే నెరవేరింది. దాన్ని సంపూర్ణం చేయడానికి స్థానిక సంస్థలను శక్తివంతం చేయాలి. అదే నిజమైన ప్రజాస్వామ్యం, అదే దేశాభివృద్ధికి అసలైన పునాది

## అంకంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ముద్రగడ



**రౌతులపూడి,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం ములగ పూడి గ్రామానికి చెందిన అంకం రెడ్డి సతీష్ సోదరుడు రామకృష్ణ అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గిరిబాబు మాట్లాడుతూ అంకం రెడ్డి సతీష్ రామకృష్ణ తో మా కుటుంబానికి దశాబ్దాలు కాలం నుండి ఎంతో అనుబంధం ఉందని రామకృష్ణ మృతి తీరని లోటు అని గిరి బాబు అన్నారు. ఆయన వెంట మండల జెడ్పిటిసి చిన్నదివాను వైసీపీ మండల నాయకులు వాసిరెడ్డి జమీలు గొల్లు వెంకట రమణ పెద్ద ఎత్తున అభిమానులు సానుభూతిపరులు ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## 21న ఎన్టీఆర్ స్టేడియంలో ఉమ్మడి కృష్ణా జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

**గుడివాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో క్రీడా క్యాలెండర్ ప్రకారం ఈనెల 21వ తేదీన ఎన్టీఆర్ మెమోరియల్ కృష్ణ మరియు ఎన్టీఆర్ జిల్లాల ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్ పురుషులకు మరియు స్త్రీలకు నిర్వహించడం జరుగుతుందని ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్టేడియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇచ్చిన పిలుపుమేరకు ప్రత్యేక క్రీడా క్యాలెండర్ను రూపొందించామని ఈ క్రమంలో ఈనెల 21వ తేదీన ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఇప్పటికే క్రీడాకారులు పేర్లు నమోదు చేయించుకోవడం జరిగిందని వెల్లడించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్ మరియు బహుమతులను అదే రోజు సాయంత్రం జరుగు ముగింపు సభ నందు ఇవ్వబడునని పేర్కొన్నారు. క్రీడాకారులను మరింత ప్రోత్సహించేలా రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహిస్తామని వెల్లడించారు. మరిన్ని వివవరములకు ఎన్.టి.ఆర్ స్టేడియం వెయిట్ లిఫ్టింగ్ కోచ్ నెం. 8522099995 కు సంప్రదించ వలెనని కోరారు. ఈ సమావేశంలో సంయుక్త కార్యదర్శి కిల్లారపు రంగ ప్రసాద్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి..

**మోపిదేవి/అవనిగడ్డ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** మోపిదేవి మండలం కప్తానుపాలెం వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ పాస్టర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు బాపట్ల జిల్లా కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామానికి చెందిన పాస్టర్ కొక్కిలిగడ్డ జక్రియ బాబు (55 సంవత్సరాలు) బైకుపై చల్లపల్లి వైపు నుండి వెళుతుండగా రేపల్లె వైపు నుండి వస్తున్న కారు రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని తప్పించబోయి బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైకుపై వెళ్తున్న పాస్టర్ కొక్కిలిగడ్డ జక్రియ బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మోపిదేవి ఎస్సై వైవివి సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# గుడివాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశాం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- సందడి వాతావరణంలో గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు.. ప్రధాన వీధుల్లో పండగ వాతావరణంలో జరిగిన నూతన విగ్రహ ఊరేగింపు.. బ్లూ టవల్ తిప్పుతూ సందడి చేసిన ఎమ్మెల్యే రాము.. జత కలిసిన యువత, అంబేద్కర్ అభిమానులు..





**గుడివాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** ప్రజలందరి దేవుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుడివాడ నడిబొడ్డున నెలకొల్పడం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ గడ్డపై అంబేద్కర్ అడుగుపెట్టిన ఈ నెల 30వ తేదీన ప్రజలందరి పండుగల విగ్రహావిష్కరణ వేడుకలు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. నెహ్రూ చౌక్ సెంటర్ లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ మరియు అంబేద్కర్ అభిమాన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేశారు. ముందుగా నాగవరప్పాడు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నెహ్రూ చౌక్ సెంటర్లో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు దళిత సంఘాల నేతలు, అంబేద్కర్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాహనంపై ఉన్న నూతన అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహాన్ని గుడివాడ పట్టణ ప్రధాన రహదారుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. చేతితో బ్లూ టవల్ తిప్పుతూ జై భీమ్ అంటూ ర్యాలీలో ఎమ్మెల్యే రాము హాల్ చల్ చేశారు. ఊరేగింపు ముగిసిన అనంతరం క్రేన్ సహకారంతో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నెహ్రూ చౌక్ కూడలి మధ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఈరోజు ఎంతో శుభదినం అని, ప్రజల కోరిక మేరకు గుడివాడ నడిబొడ్డు నెహ్రూ చౌక్ సెంటర్లో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం చేసుకోవడం సంతోషకరమన్నారు. మహా వ్యక్తి,పుణ్య పురుషుడు, దైవ సమానుడైన అంబేద్కర్ జాతీయ నాయకుడని, ఆయన వర్గాలకు అతీతుడన్నారు. విగ్రహ ఏర్పాటు కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రజలకు ఎమ్మెల్యే రాము కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, మండల టిడిపి నాయకులు వాసే మురళి, జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ పెద్దలు కాకొల్లు భస్మాకర రావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, చేకూరు జగన్మోహన్రావు, పొంగిలేటి జయరాజ్, గడ్డం ప్రకాష్, ఏసు పాదం, మెరుగు మోజేష్, కనకాంబరం, కంచర్ల సుధాకర్, ఇమాన్యుయల్, డేవిడ్, లంకపల్లి త్రినాథ్, దాసు శ్యామ్, సీతయ్య, ఏడుకొండల, దారం శ్రీను, ఉప్పల వెంకటేశ్వరరావు, రామగురు సాల్మన్ రాజ్, చింత కమలయ్య, రాజేష్, దాసు, మద్దాల కరుణాకర్, పిల్ల సల్మాన్ రాజ్, గుడివాడ జోన్స్, దొడ్ల ప్రదీప్, నాగరాజు, కొండం రాజు, రుజుముల రవి, బుల్ల కింగ్, ఉపేంద్ర, మల్లికార్జునరావు, కృష్ణారావు, వెయ్యల వెంకటేశ్వరరావు, సుబ్బారావు, కూటమి పార్టీల నాయకులు గోకవరపు సునీల్, నిమ్మగడ్డ సత్యసాయి, బింజం, జోజి, భార్గవ్, నాగరాజు, పట్టు అంజయ్య, అంగడాల శ్రీను, నిమ్మగడ్డ నాగ శాస్త్రి, పూసల నాంచారయ్య, రంజిత్, సురేష్, పలసాని భవాని తదితరులు పాల్గొన్నారు.

# సహచరుడిగా ప్రజలకు సేవలందిస్తా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో 8వ వార్డులో పిజిఆర్ఎస్.. సమస్యల వినతులు అందించిన ప్రజానీకం.. అత్యధిక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** ప్రజలతో కలిసి ఉంటూ వారి సహచరుడిగా సమస్యల పరిష్కరించడంలోనే నాకు సంతృప్తి ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. గుడివాడ పట్టణం 8వ వార్డు సచివాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శనివారం ఉదయం అధికార యంత్రాంగం తో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర వార్డులకు చెందిన ప్రజానీకం తమ సమస్యల వినతులను ఎమ్మెల్యే రాముకు అందించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇతర సమస్యల పరిష్కారానికి త్వరగతిన చర్యలు తీసుకుంటానని వినతులు ఇచ్చిన వారికి అయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న త్రాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టామని, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నన్ను నమ్మి అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. పథకాల అమలులో సమస్యలు తలెత్తితే గుడివాడ ప్రజా వేదిక కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఆయన సూచించారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, ఏ.ఈ. ఉష, ఏ.డి. బాబీరాజు, మున్సిపల్ ఏ.ఈ. రాజేష్, ఎలక్ట్రాన్ ఏ.ఈ. సత్యనారాయణ, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, ఆర్నేపల్లి పాండురంగారావు, వద్దాది నాగరాజు, చీకటి శేషు, తోట వెంకటేశ్వరరావు, సయ్యద్ జబిన్, ఇమాన్యుయల్, ఏడుకొండల, శారద, తోట వెంకటేష్, మున్సిపల్ రెవిన్యూ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల పై విద్యార్థులకు అవగాహన





**చంద్రగిరి,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** పది రోజులు ప్రత్యేక సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా బోయరెడ్డి నాదముని రెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ హై స్కూల్లో 6వ నుండి 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ ధన మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, పోషకాహార ఆవశ్యకత, పిల్లల హక్కులు, లింగ వివక్ష నిర్మూలన, సైబర్ భద్రత, మంచి అలవాట్లు, వ్యక్తిగత శుభ్రత మరియు మెనూస్ట్రువల్ , అలాగే యువసఖి గ్రూపుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో జెడ్ పి హై స్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీ భాస్కర్, ఉపాధ్యాయులు, చంద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ ధన, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, మునిజ్యోతి, మహిళా పోలీస్ హరిత, ఏఎన్ఎంలు గుర్రమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరుని భక్తులకు అన్నసమారాధన...

**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. శనివారం దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. 8వేల మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తీర్ధప్రసాదాల్ని భక్తులు స్వీకరించారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## విజయవంతమైన గుడివాడ "జాతీయ మెగా లోక్ అదాలత్"



**గుడివాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాసంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం శనివారం స్థానిక కోర్టు కాంపౌండ్ నందు మండల న్యాయసేవాధికార కమిటి గుడివాడ వారి అధ్వర్యంలో జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఇందులో మొత్తం 4 బెంచిలను ఏర్పాటు చేసి 2619 కేసులను రూ॥ 1,58,03,636/- పరిష్కరించడం జరిగిందని చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార కమిటి. శ్రీ జి.సుబ్రహ్మణ్యం తెలియజేసారు. సివిల్ కేసులు 13 (రు॥ 15,35,083/-), క్రిమినల్ కేసులు 2598 (రు॥ 50,49,603/-), ఇతరాలు 8 (రు॥ 32,18,950/-) మొత్తం 2619 కేసులు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్‌లో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) శ్రీ. యస్. వాసుదేవ్ గారు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి పి. గాయత్రి గారు, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ మిస్. డి. అరుంధతి గార్లు మరియు బ్యాంకు అధికారులు, ఇన్సురెన్సు మేనేజర్లు, పోలీసు అధికారులు, న్యాయవాదులు అందరికి ఇంతటి ఘనవిజయం అందించినందుకు ప్రతి ఒక్కరికి తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మానవతా గుడివాడ వారి అధ్వర్యంలో నెలవారీ పచారీ సరుకుల వితరణ..



**గుడివాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** శనివారం కర్ల కోటేశ్వరరావు వృద్ధాశ్రమంలో అర్జున్ రావు మంజుల దంపతుల కుమారుడు వెంకట సాయి బలరాం 32 జన్మదిన సందర్భంగా బియ్యము కూరగాయలు, నిత్యావసర వస్తువులు పండ్లు కూడ పంచి పెట్టడం జరిగింది. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున వెంకట సాయి బలరాంకు హ్యాపీ బర్త్ డే విషెస్ తెలుపుతూ మరిన్ని పండుగలు చేసుకోవాలని సంస్థ కోరుచున్నది. దండమూడి సీతారామస్వామి ఆధ్వర్యంలో అని ఈ కార్యక్రమము నిర్వహించబడినది ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు. ఇతర సభ్యులు మానవ సంస్థ సెక్రటరీ నందమూరి పద్మజ, కోశాధికారి రాధాకృష్ణ కార్యవర్గ సభ్యులు సామి రామ్మోహన్రావు వీర లక్ష్మయ్య మరియు అర్జున్ రావు మంజుల దంపతులు.. కోన రామారావు మెరుగు మాల బ్రహ్మయ్య బలరాం చింతలూరి సత్యనారాయణ సూరిబాబు కేశ్వర రావు సంస్థ మేనేజర్ సుధాకర్ ఇతర సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు.

## కాకాని హరి ని పరామర్శించిన వై.ఎస్.ఆర్.సి.పి. నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామ వై ఎస్ ఆర్ పార్టీ మాజీ అధ్యక్షులు కాకాని హరి కి ఇటీవల కాలంలో కాలుకు ఫ్యాక్చర్ అయ్యి హాస్పిటల్లో చికిత్స పొంది ఇంట్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు శుక్రవార వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు.వారితో పాటు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు డేరంగుల శీను, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాతకోటి ఉదయభాను, మల్లెబోయిన సైదులు, సోషల్ మీడియా అధ్యక్షులు నల్లబోతుల వెంకటేష్ ఈటూరి వెంకట్, తదితరులు పరామర్శించారు.

## కోడూరు మండలంలో యూరియా కొరత లేదు

- యూరియా నిల్వలు ఉన్నాయి
- మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్



**కోడూరు,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** కోడూరు మండలంలో యూరియా కొరత లేదని ప్రస్తుతం పిఎసిఎస్ ల వద్ద ప్రైవేట్ దుకాణాల వద్ద యూరియా అందుబాటులో ఉందని కోడూరు మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్ తెలిపారు. శనివారం ప్రైవేట్ దుకాణాలు ద్వారా ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీల ద్వారా దాదాపుగా 1252 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామన్నారు. రైతాంగం అవసరం మేరకు, ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయటం జరుతుందని,ఇంకా రైతాంగానికి ఎవరైనా అందక పోతే వ్యవసాయ సిబ్బందికి తెలియపరచాలని కోరారు.

# జాతీయ లోక్ అదాలత్ లో కాలయాపన లేకుండా పరిష్కారం

**-16వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి శ్రీనివాసరావు**



**నందిగామ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** లోక్ అదాలత్ ద్వారా కాలయాపన లేకుండా రాజీ పడ్డ కక్షిదారులు. కేసులను త్వరత గతిన పరిష్కరించుకోవచ్చునని 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం నందిగామ మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్,16వ అదనప జిల్లా న్యాయమూర్తి పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు న్యాయవాదులు దాసరి వెంకటరావు, తుర్లపాటి మార్కండేశ్వర శర్మ సమక్షంలోఇరువర్గాల కు రాజీ చేసి పిటిషన్ దారులకు ఒక్కొక్క వాయిదా కేసులో 75 లక్షలు,75 లక్షల మొత్తం కలసి ఒక కోటి 50 లక్షల రూపాయల పరిహారంగా కక్షిదారులకు అందజేశారు. ఈరోజు జరిగిన జాతీయలోక్ అదాలత్ లో ఇరువర్గాల కక్షీదారులు రాజీ చేసుకోవడం వలన డబ్బు సమయం ఆదా అవుతుందని ఇరువర్గాల మధ్య స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని శు భపరిణామమని జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు అన్నారు. కోర్టు ఆవరణలో మూడు బెంచీల ద్వారా494 పలు కేసులు సంబంధించి రు3,72,12,384/-పరిహారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి రియాజ్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధానిపై జగన్ రివర్స్ డ్రామాకు తెరతీశారు

- మూడు రాజధానుల పాట పాడి రాజధానిని విధ్వంసం సృష్టించారు.
- అమరావతి మహిళలకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి,
- వైసిపి కనుమరుగు ఖాయం
- అమరావతి రాజధాని చంద్రబాబే పూర్తి చేస్తారు...
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** అమరావతి రాజధానిపై జగన్ రివర్స్ డ్రామాకు తెరతీసారని ఎన్ని డ్రామాలు వేసిన జగన్ ను రాష్ట్ర ప్రజలు క్షమించరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు అమరావతిలో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మూడు రాజధానులంటూ ముందుకు బోల్తాపడిన జగన్ రెడ్డి ఇప్పుడు మరో కుయుక్తితో ముందుకు వస్తున్నట్లు కనిపిస్తోందని. మూడు రాజధానులంటే అమరావతి రాజధానిని విధ్వంసం చేసిన జగన్ ఇప్పుడు రాజధానికి అనుకూలంగా ఉన్నానని సంకేతాలు పంపడం పై రాజధాని ప్రాంత ప్రజలు జగన్ పై విరుచుకు పడుతున్నారని ఆయన అన్నారు అమరావతి రాజధాని వ్యతిరేకంగా మాట్లాడితే భవిష్యత్తులో ఉన్న మూడు సీట్లు పోతాయనే భయంతో జగన్ యూటర్న్ తీసుకుని ఇప్పుడు అమరావతే మా రాజధాని అంటూ సజ్జల రామకృష్ణారెడ్డితో మరో వంచనకు తెరతీస్తున్నారని ఆయన విమర్శించారు నిన్నటి దాకా అమరావతి స్మశానం.కమ్మరావతి అంటూ అమరావతి పై విష ప్రచారం జగన్ చేయించాడని ఆయన మండిపడ్డారు అమరావతి రాజధానిపై 2019 ఎన్నికల్లో ప్రజలను జగన్ మోసం చేశారని రాజధానిపై జగన్ ది గెలిస్తే ఒక మాట, ఓడితే మరొక మాట అని ఆయన విమర్శించారు స్థానిక సంస్థ ఎన్నికలు వస్తున్నాయని జగన్ రాజధాని పైన కొత్త డ్రామాకు ఆడుతున్నాడని ఆయన విమర్శించారు జగన్ ఎన్ని డ్రామాలు వేసిన జగన్కు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన చెప్పారు రాష్ట్రంలో జగన్ తలకిందులు తపస్సు చేసిన మళ్లీ గెలవడని ఆయన జోష్యం చెప్పారు రాష్ట్రంలో వైసిపి కనుమరుగవటం ఖాయమన్నారు అమరావతి రాజధాని విధ్వంసం సృష్టించి మహిళలను వేధించినా జగన్ రాజధాని మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు జగన్ హయాంలో అమరావతి మునిగిపోతుందని అమరావతి స్మశానమని విష ప్రచారం చేయించినా జగన్ ఇప్పుడు మళ్లీ మరొకసారి ప్రజలను బోల్తా కొట్టించాలని వ్యూహంతో అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిని చెప్పిస్తున్నారని ఆయన విమర్శించారు జగన్ హయాంలో మూడు రాజధానుల పాట పాడిన జగన్ ఇప్పుడు సిగ్గు ఎగ్గు లేకుండా మరోసారి అమరావతికి జై కొట్టడం విచిత్రంగా ఉందని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్ ని రాజధాని లేని రాష్ట్రంగా జగన్ మార్చాడని అమరావతి రాజధాని ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు

# సుశీల, కృష్ణవేణి కుటుంబానికి అండగా మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

- మంత్రివర్యులు సొంత నగదు రూ.ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలు చొప్పున రూ.10వేలు అందజేసిన మంత్రివర్యులు
- మాట తప్పని మంత్రి వర్యులు గతంలో ఇచ్చిన మాట ప్రకారం అగ్నిప్రమాద బాధితులను ఆదుకొంటున్న మంత్రివర్యులు



**చాట్రాయి,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** చాట్రాయి.మండలం తుమ్మగూడెం గ్రామానికి చెందిన,సుశీల, కృష్ణవేణి కుటుంబాలు ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు,సర్వసం కోల్పోయిన సంగతి తెలుసుకొని రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి ఇరువురు కుటుంబ సభ్యులను కలిసి,పేరు, పేరున పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం మంత్రి,ఇరువురు కుటుంబాలకి ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ.10వేలు అందజేసిన మంత్రివర్యులు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అదుకుంటుందన్నారు, తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించిన మంత్రి. ఇరువురు కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించారు.నిస్సహాయక కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా ఆదుకుంటుందని మంత్రివర్యులు అన్నారు.ఇరువురు కుటుంబాలకు అండ దండగా ఉంటూ నా వంతు సహాయ,సహకారాలు అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు, మంత్రివర్యులు వెంట తెలుగుదేశం, నాయకులు కార్యకర్తలు తదితర పెద్దలు,పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల నిరంతర పర్యవేక్షణ

- ప్రతి ఇంటికీ మినరల్ వాటర్ పంపిణీ
- ట్రాకింగ్, ట్రీట్మెంట్ విషయంలో పూర్తి అప్రమత్తం
- డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం
- ముందు జాగ్రత్తగా ఫుడ్ అవుట్లెట్ల మూసివేత
- ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** న్యూ రాజరాజేశ్వరిపేటలో ప్రతి ఇంటికీ మినరల్ వాటర్ అందిస్తున్నామని.. ప్రజలు కూడా అధికారులు, సిబ్బంది చేస్తున్న సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ.. న్యూ జీజీహెచ్ను సందర్శించి డయేరియా బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. భయపడాల్సిన పనిలేదంటూ భరోసా కల్పించారు. అనంతరం ఆర్ఆర్పేటలో పర్యటించి ప్రజలకు స్వయంగా డయేరియాపై అవగాహన కల్పించారు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని.. అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ డయేరియా కేసుల ట్రాకింగ్తో పాటు సకాలంలో వైద్యం అందించే విషయంలో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరిలోనైనా రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే వారిని ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి, వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్తగా ఫుడ్ అవుట్లెట్లను మూసివేసినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక కరపత్రాల ద్వారా అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి డయేరియాపై అవగాహన కల్పిస్తున్నారని.. ప్రజలు ఈ సూచనలను తు.చ. తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని.. అయితే జాగ్రత్తగా ఉండాలని.. ఏ సహాయం కావాలన్నా, సమాచారం కావాలన్నా కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (91549 70454) నంబరుకు కాల్ చేయొచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# శ్రీ కొండలమ్మ దేవస్థాన నూతన చైర్మన్ గా ఈడే వెంకట విష్ణు మోహన్ రావు



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానానికి దేవదాయ ధర్మదాయ కమీషనర్ గొల్లపూడి వారి ఉత్తర్వుల ప్రకారం నూతన ధర్మకర్తల మండలి నియామక ఉత్తర్వులు శనివారం జారీ అయ్యాయి. చైర్మన్గా ఈడె వెంకట విష్ణు మోహన్ రావు(మోహన్), ధర్మకర్తలుగా తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంనేయులు, కళ్లేపల్లి సుగుణశేఖర్, మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్రబాబు, పెద్దిబోయిన శ్యామలాదేవి, నూతులపాటి లక్ష్మీ పావనిని నియమించినట్లుగా ఆదేశాలు వచ్చాయి.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన





**నరసరావుపేట,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** 2024 ఎన్నికల సమయంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి నేతలు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ బీసీ సంక్షేమ సంఘం నిరసన కార్యక్రమం నిర్వహించింది. బీసీలకు కావలసిన 1. రక్షణ చట్టం, 2. స్థానిక సంస్థల ఎన్నకలలో 33% రిజర్వేషన్లు, 3. చట్టసభ ఎన్నికలలో 34%, 4. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయటం, 5. రాజధాని అమరావతిలో మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేల స్మృతివనం ఏర్పాటు చేయుటపై బీసీ సంఘ నాయకులు కలెక్టరేట్కి వెళ్లి డిఆర్ఓ మురళికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ అనాదిగా ఆధిపత్య పెత్తందారీ సమాజంలో అణచివేత నీడన దోపిడీలకు గురవుతూ అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న బీసీలకు, ఎస్సీ, ఎస్టీ, మాదిరిగానే ప్రత్యేక చట్టం తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారన్నారు. సంవత్సన్నర గడుస్తున్నా ఈ కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తటం లేదన్నారు. వాస్తవంగా బీసీ సమాజం బీసీలకు కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలని కోరుకుంటున్నారు. ఏప్రిల్తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్న వేళ మూడు నెలలు ముందే ఎన్నికలు నిర్వహిస్తామని ఎలక్షన్ కమిషన్ అంటున్నారు. కానీ ఇంతవరకు రాష్ట్రంలో కుల గణన సమగ్రంగా నిర్వహించకుండా స్థానిక, ప్రాదేశిక నియోజకవర్గం విభజన పూర్తి చేయకుండా బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు ఎలా నిర్వహిస్తారని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏప్రిల్తో స్థానిక సంస్థల సమయం ముగుస్తున్నందున మూడు నెలల ముందే ప్రభుత్వం ఎన్నికలు జరపాలనే ఆలోచన విరమించాలి. ఏదైతే రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన జరిపి, ప్రాదేశిక నియోజకవర్గం విభజన పూర్తి చేసి బీసీలకు వారి వారి జనాభా దామాషా మేరకు స్థానిక సంస్థల రిజర్వేషన్ అమలు జరపాలన్నారు. రాజ్యాంగ న్యాయపరమైన చిక్కులన్నింటిని అధిగమించి కూటమి ప్రభుత్వ తప్పక బీసీలకు 34% రిజర్వేషన్లు అమలు అయ్యేలా చేసిన తర్వాతే, స్థానక సంస్థల ఎన్నికలు నిర్వహిఇంచాలని వారు ఆ మెమొరాండం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు జనాభా దామాషా మేరకు బీసీ సబ్ ప్లాన్ రూపొందించి ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక నోడల్ ఏజెన్సీల ద్వారా సక్రమంగా నిధులు ఖర్చయ్యేలా చూసి బీసీల సాధికారతకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల స్మృతి వనాన్ని సకల సదుపాయాలతో ప్రపంచంలోనే అద్భుత కళాఖండంగా, దేశం గర్వించే రీతిలో నిర్మాణం జరపాలని విజ్ఞప్తి చేశారు. సదరు 5 బీసీ సమాజ విజ్ఞాపనలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లిపర బాలాజీ, సుతారం విశ్వేశ్వరరావు, సరికొండ తిమ్మరాజు, ఫణిదం లోను బాబు, అల్లూరకి శేఖర్, వినుకొండ అప్పారావు, మేకల నాగరాజు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన కృతికా శుక్లా



**నరసరావుపేట,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్లో శనివారం పల్నాడు జిల్లా నూతన కలెక్టర్గా కృతికా శుక్లా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్కు వచ్చిన ఆమెకు జేసీ సూరజ్ గనోరే, డీఆర్వో మురళి, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి దేవస్థానం వేదపండితులు ఆశీస్సులు పలికారు. ఈ సందర్భంగా కృతికా మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# వెలివోలు వాసులను బెంబేలెత్తిస్తున్న కోతులు

- కోతులు దాడిలో గాయపడినవారెందరో!
- ఇళ్ళలోకి వచ్చి కిష్కింధకాండ.
- తోటల పరిస్థితి సరేసరి.



**చల్లపల్లి/అవనిగడ్డ,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కోతి మూక వెలివోలు వాసులను బెంబేలెత్తిస్తున్నాయి.చల్లపల్లి మండలం వెలివోలు గ్రామం కోతుల గుంపులకు ఆవాసంగా మారింది.. కోతుల నియంత్రణ పట్ల పంచాయతీ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వాటి సంతతి వందల్లోకి చేరింది.పెరిగిన వానర సంతతికి అవసరమైన ఆహారం సరిపడా లభించకపోవడంతో ఆకలి తీర్చుకునేందుకు అవి పంటపొలాల్లో పడి పంటలను నాశనం చేస్తున్నాయి.ముఖ్యంగా కరకట్ట దిగువున సాగులో ఉన్న వాణిజ్య పంటలైన కొబ్బరి ,కూరగాయ తోటలు,అరటి తోటలను ధ్వంసంచేస్తూ తినేస్తున్నాయి.కోతుల బెడదతో కూలీలు సైతం ఆ ప్రాంతంలో పొలం పనులకు రావడానికి వెనకడుగేస్తున్నారు.కోతులు పంటలను నాశనం చేస్తుండటంతో రైతులకు ప్రతిసారీ ఆర్థిక నష్టాలు తప్పటంలేదు.కరకట్టపై గుంపులు గుంపులుగా చేరి వాహనదారులను భయభ్రాంతులకు గురి చేయడంతో వాహనం అదుపుతప్పి అనేక మంది ప్రమాదాలబారిన పడిన సంఘటనలు కోకొల్లలు.ఇదంతా ఓ ఎత్తయితే గ్రామస్తుల ఇళ్ళవద్ద మరోఎత్తుగా ఉంది.రోజులో ఏదో సమయంలో దండెత్తినట్లుగా కోతుల గుంపు ఇళ్ళలోకి చొరబడి ఇళ్ళలోని ఆహర పదార్ధాలను,నిత్యావసర వస్తువులను స్వాహా చేసేస్తూ సామాన్లు చిందరవందరగా చేసి కిష్కిందకాండ సృష్టిస్తున్నాయి.కోతులను తరిమేందుకు సాహసిస్తే నిర్దాక్షిణ్యంగా దాడిచేసి గాయ పరుస్తున్నాయి.కోతులగుంపు ఊళ్ళోకి వచ్చిందంటే ఎక్కడ దాడిచేసి గాయపరుస్తాయోనని భయంతో బయటకు రావడానికే జంకే పరిస్థితి.ఇప్పటికే ఎంతోమంది కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందారు.ఇంత జరుగుతున్నా పంచాయతీ అధికారులు కోతుల నియంత్రణకు తీసుకున్న చర్యలు శూన్యం.ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి కాపాడాలని పలువురు వెలివోలు గ్రామస్తులు కోరుతున్నారు.


BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL - CUM- HON'BLE VII[th] ADDL. DISTRICT & SESSIONS JUDGE AT VIJAYAWADA

M.V.O.P. No. 221/2023

Between :-
Vanamala Rani And Others ... Petitioners
AND
1. Bogadi Anil Kumar
2. Mathukumalli Suvarchala Devi ... Respondents

To
**Respondent No. 2**
Mathukumalli Suvarchala Devi, D/o. Raghunadha Babu, Hindu, Aged about 42 Years, Private Bus Owner, R/o. 17-4-16/3, Guntur Road, Narasaraopet, Guntur District.

పై నెంబరు గల పిటీషనును 1వ పిటీషనరు యొక్క భర్త గారు రోడ్డు ప్రమాదంలో మరణించగా సదరు మరణానికి నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా 2వ రెస్పాండెంటు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 16-09-2025 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ది. 16-09-2025వ తేది ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించ బడును.

(By Order of the Court)
K.V. రాఘవరావు
I. మురళీ కృష్ణధర్
న్యాయవాదులు
విజయవాడ.
సెల్ నెం. 9246474096
13-09-2025


# చిలకలూరిపేట సబ్ డివిజన్ పరిధిలోకి మార్చాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : సిపిఐ





**నరసరావుపేట,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** నరసరావుపేట డివిజన్ పరిధిలోని రొంపిచర్ల, నకిరేకల్లు, శావల్యాపురం, ఈపూరు మండలాలలను చిలకలూరిపేట డివిజన్లో కలిపే ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని స్థానిక శాసన సభ్యులు చదలవాడ అరవింద్ బాబు మరియు నరసరావుపేట విద్యుత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ను సిపిఐ నాయకులు మెమొరాండం సమర్పించారు. అలా చేయని యెడల భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని కాసా రాంబాబు తెలియజేశారు. అందరికీ అందుబాటులో ఉన్న నరసరావుపేట డివిజన్ను కొంతమంది అధికారులు స్వార్థ ప్రయోజనాల కోసం చిలకలూరిపేట డివిజన్లో కలిపే ప్రయత్నాలను విరమించుకోవాలని, అందరికీ అందుబాటులో నరసరావుపేట ఉండగా కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి ఈ ప్రపోజల్ తీసుకురావడంతో రూరల్ మండలాల ప్రజలు అందరూ ఇబ్బందులకు గురవుతారాని తక్షణమే ప్రజలకు అందుబాటులో ఉండే నరసరావుపేట డివిజన్లోనే ఈ మండలాలను యధావిధిగా కొనసాగించాలని కోరడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి సిహెచ్. సత్యనారాయణ రాజు, సిపిఐ మండల కార్యదర్శి రోడ్ల అంజిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నాయకులు సిహెచ్. నాగేశ్వరరావు, యు. రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాహన మిత్ర పథకం.. కూటమి ప్రభుత్వ వరం

- ఆటోవాలాకు దసరా పండగే..
- పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ప్రతి వర్గం సంతృప్తిని కాంక్షిస్తూ.. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సమిష్టి పోరాటంతో వైసీపీ విధ్వంస పాలనకు చరమగీతం పాడిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తున్నదని వెల్లడించారు. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ.. జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నదని పేర్కొన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం అమలుతో ఆటోలలో ప్రయాణించే ప్రయాణీకుల సంఖ్య తగ్గి ఆటోడ్రైవర్లు ఆదాయం కోల్పోతున్న నేపథ్యంలో వారికి తగిన ఆదాయం అందిస్తామని ప్రకటించటం అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్న విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు.

**వాహన మిత్ర పథకం.. కూటమి ప్రభుత్వ వరం..**

సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని స్త్రీ శక్తి పేరిట గత నెల 15న కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని బాలాజీ గుర్తు చేశారు. ఈ పథకం వల్ల తమకు ఆదాయం తగ్గుతుందని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందారని, అప్పట్లోనే కూటమి ప్రభుత్వం వీరికి భరోసా ఇచ్చిందని గుర్తు చేశారు. మాట ఇస్తే అమలు చేసే ప్రభుత్వంగా వారికి రూ. 15 వేల చొప్పున దసరా కానుకగా అందిస్తామని చెప్పడంతో ఆటోవాలాలు తమ కష్టాలు తీరుతాయని సంబరపడుతున్నారని ఆయన వెల్లడించారు.

# డ్రోన్ నిఘా నీడలో కోటప్పకొండ పరిసర ప్రాంతాలు





**నరసరావుపేట,సెప్టెంబరు 13 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా ఎస్పు కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో కోటప్పకొండ పరిసర ప్రాంతాలతోపాటు నిర్మానుష్యమైన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించారు. నరసరావుపేట రూరల్ పోలీసులు ముఖ్యంగా పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేర నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట నిర్వహణ, చైన్ స్నాచింగ్, రహదారి దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టం జరుగుతుందని తెలిపారు. నేరాలు జరగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేయడం జరిగినట్లు పోలీసులు తెలిపారు. కావున ఎవరైనా చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రణకు పల్నాడు పోలీసులు వినూత్న చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కి తెలపాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు సూచించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188